


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అన్నమయ్య

శనివారం | 27 సెప్టెంబర్ 2025

పేజీలు 8


నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి అన్ని శాఖల

## అధికారులు పనిచేయాలి

-జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్..



**తంబళ్లపల్లి,మేజర్ న్యూస్** : తంబళ్లపల్లి నియోజకవర్గం సమగ్ర అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు మరియు సిబ్బంది నిబద్ధతతో పని చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలోని మీటింగ్ హాల్లో తంబళ్లపల్లి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన ఎమ్మార్వోలు ఎంపీడీవోలు వివిధ శాఖల మండలస్థాయి సిబ్బంది తదితరులతో రెవెన్యూ, వ్యవసాయం ఉద్యానవనం, గ్రామీణ నీటిసరఫరా, రోడ్లు భవనాలు, విద్యశాఖ, ఐసిడిఎస్, వైద్య ఆరోగ్యశాఖ,విద్యుత్ శాఖ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ నిశాంత్కుమార్ తంబళ్లపల్లి నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సమావేశాన్ని ప్రారంభించిన మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి మరియు నియోజకవర్గ ప్రత్యేక అధికారి అమర్నాథ్ రెడ్డి తంబళ్లపల్లి నియోజకవర్గానికి సంబంధించిన వివిధ అంశాలను జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల, మండల స్థాయిలో తాగునీరు, సాగునీరు,ఎరువులు, ఆరోగ్య సంబంధిత సమస్యలు తదితర అంశాలపై అధికారులు చురుకైన సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.ప్రతి శనివారం సాయంత్రం లోపు అధికారులు తమ తమ నియోజకవర్గ స్థాయి సమస్యలపై వివరమైన నోట్స్ సిద్ధం చేసి, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్లకు పంపడం తప్పనిసరిగా మీ పనులలో భాగం చేసుకోవాలని మిగతా 2లో



## మైనార్టీలకు అవకాశం ఇస్తేనే

# గెలుపు ఖాయం..

- పల్లా శ్రీనివాసరావును, నారా లోకేష్ ను కలిసిన ముస్తాక్ అహ్మద్
- 20 శాతం పైగా ఉన్న ముస్లింల ఓట్లు పార్లమెంటులో కీలకం,,,
- రాజంపేట పార్లమెంటును సైతం కైవసం చేసుకుంటాం,,
- అవకాశం ఇస్తే నిరూపించుకుంటాం,,



**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** పార్లమెంట్ వ్యాప్తంగా 20 శాతానికి పైగా ఉన్న ముస్లింల ఓట్లు సాధించాలంటే రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షుని పదవి ముస్లింలకు కేటాయిస్తే పార్లమెంట్ పరిధిలో టిడిపి జెండా ఎగరడం ఖాయమని మైనార్టీ నాయకుడు ముస్తాక్ అహ్మద్ తెలియజేశారు. శుక్రవారం ఆయన రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, రాష్ట్ర మంత్రి యువనేత నారా లోకేష్ను కలిసి రాజంపేట పార్లమెంట్ పరిస్థితులపై, తన ఆసక్తిపై, మైనార్టీల మనోగతంపై వివరించారు. ముఖ్యంగా రాజంపేట పార్లమెంట్లో గెలుపోటములు నిర్ణయించే స్థాయిలో మైనార్టీలు ఉండడం, పోయిన ఎన్నికల్లో కూడా వారి ఓట్లే కీలకము కావడం, రాజంపేట పార్లమెంటు పరిధిలో ఉన్న అనేక అసెంబ్లీ నియోజకవర్గాలలో పెద్దఎత్తున ముస్లిం ఓటర్లు ఉండడంతో ప్రస్తుతం రాజంపేట పార్లమెంట్ అధ్యక్ష పదవిని ముస్తాక్ అహ్మద్ ఆశిస్తున్నారు. ఎన్నో సంవత్సరాలుగా వారి కుటుంబం టిడిపికి సేవలందిస్తూ ఉండడం, ముస్తాక్ అహ్మద్ కూడా తెలుగుదేశం పార్టీ తరఫున పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేస్తూ ఉండడం, మైనార్టీలలో మంచి మద్దతు ఉండడం, అలాగే తెలుగుదేశం పార్టీ వైపు మైనార్టీలు మొగ్గు చూపాలంటే మైనార్టీలకు పార్లమెంట్ అధ్యక్ష పదవి ఇవ్వాలనే డిమాండ్ ఎక్కువ అవ్వడంతో అన్ని విషయాలను బేరీజు వేసుకొని ఎన్నో ఏళు ్లగా టిడిపికి అందని ద్రాక్షగా ఉన్న పార్లమెంట్ గెలుపును దృష్టిలో ఉంచుకొని గెలుపు కీలకంగా మిగతా 2లో

## మంచి ప్రభుత్వం..మంచి జరిగే ప్రభుత్వం

-చంద్రన్న పాలనలో ప్రతి చెరువు నిండు కుండే

-పాలం చెరువు, దేవదాసి చెరువుకు జలహారతి ఇచ్చిన రాజంపేట టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి చమర్తి



**వీరబల్లి,మేజర్ న్యూస్:** చిత్తశుద్ధిఉంటే అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయనీ, వీరబల్లిలో భూములు దోచుకోవడంపై ఉన్న శ్రద్ధచెరువులకు కాలువలు నిర్మించడం వైసిపి నాయకులకు లేకపోయిందనీ,నేడు కూటమి పాలనలో అన్ని చెరువులు నింపుతున్న ఘనత మాకూటమి ప్రభుత్వంకే దక్కుతుందని రాజంపేట టీడీపీ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. శుక్రవారం వీరబల్లి మండల పరిధిలోని పాలం చెరువు, మిగతా 2లో



## మా ఇష్టం ఎప్పుడైనా వస్తాం...!

-సమయపాలన పాటించని సచివాలయ సిబ్బంది.. -లబ్ధిదారులకు తప్పని ఎదురు చూపులు..

-సచివాలయంలో ఖాళీ కుర్చీలు దర్శనం.. -తనిఖీలు నిర్వహించని అధికారులు..



**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు మండల కేంద్రంలోని సచివాలయం1ప్రజలకు మరింత దగ్గరగా సేవలందించేందుకు ఏర్పాటుచేసిన సచివాలయ వ్యవస్థతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. సిబ్బంది సకాలంలో రాకపోవడం.. వచ్చినా కుర్చీల్లో లేకపోవడంతో ప్రజలకు సక్రమంగా సేవలందడం లేదు. బదిలీల పేరుతో చాకులు చెబుతూ, మండలంలోని సచివాలయ సిబ్బంది సమయ పాలన పాటించకపోవడం ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ, సమయపాలన పాటించకుండా వారికి మిగతా 2లో

# మా ఇష్టం ఎప్పుడైనా వస్తాం...!




**(మొదటి పేజీ తరువాయి)**తీరిక సమయంలో వచ్చి ముఖం చూపించి వెళ్లిపోతున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భోజనం విరామం సమయం మధ్యాహ్నం 1నుండి 2 గంటల వరకు ఉంటుంది. అయినా సచివాలయ సిబ్బంది మాత్రం 3 మూడు గంటలు కావస్తున్న సచివాలయానికి రాకపోవడం విడ్డూరంగా ఉందని అంటున్నారు. మండల కేంద్రంలోని సచివాలయంలో సమయం మించుపోతున్నా సిబ్బంది మాత్రం రాలేదు.సిబ్బంది మాత్రం ఇక వారికి నచ్చిన టైమ్‌కి వస్తున్నారు. సచివాలయంలో సమస్యలపై వస్తున్న లబ్ధిదారులకు సిబ్బంది లేకపోవడంతో ఖాళీ కుర్చీలు దర్శనమిస్తున్నాయని పలువురు బహిరంగానే విమర్శిస్తున్నారు. మండల కేంద్రంలొనే టైమ్‌కి రావడం లేదంటే గ్రామీణ ప్రాంతాల్లో ఉండే సచివాలయాల్లో పనిచేసే ఉద్యోగులపరిస్థితి ఇంకెంతఘోరంగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చును. సచివాల యంలో సిబ్బంది రాక కోసం లబ్ధిదారులు ఎదురు చూస్తూ విసిగిచింది వెళ్తున్నారు. సమయం మించిపోతున్నా రాకపోవడంతో లబ్ధిదారులు నానా అవస్థలు పడుతూ వెళ్తున్నరు. మండలంలోని సచివాలయాలను అధికారులు పట్టించు కోకపోవడంతో సచివాలయ సిబ్బంది ఎప్పుడు వస్తారో.. ఎప్పుడు వెళ్తున్నారో తెలియడంలేదు.ప్రజలకు మెరుగైన సేవలు అందడం లేదని పలువురు బహిరంగగానే విమర్శిస్తున్నారు. ప్రజలు చెప్పులు అరిగేలా తిరుగుతే గాని పనులు జరగడంలేదు. అధికారులు పర్యవేక్షణ లోపం వల్లే సచివాలయాల వల్ల ప్రజలకు పూర్తిస్థాయిలో సేవలు అందడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. మండల అధికారులు ప్రతి సచివాలయం తనిఖీలు నిర్వహిస్తే, సచివాలయ సిబ్బంది విధులు సక్రమంగా నిర్వహిస్తారని ప్రజలు చెబుతున్నారు. తక్షణమే అధికారులు స్పందించి ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.



## మంచి ప్రభుత్వం..మంచి జరిగే ప్రభుత్వం

**(మొదటి పేజీ తరువాయి)**దేవదాసు చెరువులో జల హారతి ఇచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువులు, కాలువలు పూడ్చి రియల్ ఎస్టేట్ చేసే మీరెక్కడ, చెరువులకు కాలువలు తయారుచేసి నీరుస్తున్న మేమేక్కడ అని,వీరబల్లి మండలంలో ప్రతి చెరువును అభివృద్ధి చేసి ప్రతి ఎకరానికి నీరు ఇస్తాం అని,ప్రతి చెరువును, కుంటలకు నీరు ఇచ్చే బాధ్యత మాదేనని, చంద్రన్న వస్తే కరువన్నారనీ,నేడు నిండిన చెరువుల మీకు కనిపించడం లేదా అని తెలిపారు. రాజకీయం కోసం, అక్రమార్చన కోసం చెరువులను ఆదాయ మార్గాలుగా వైసీపీ నాయకులు ఎంచుకున్నారనీ, కూటమి ప్రభుత్వంలో చెరువులను రైతుల కల్పవృక్షంగా మారూస్తున్నాం అని,మంచి ప్రభుత్వానికి దేవుడు కూడా సహకరిస్తారనీ నిరూపణ అవుతుందని,వైసీపీ నాయకుల స్వార్థం కోసం రాజంపేట ప్రజల ఆశా కిరణం అన్నమయ్య డ్యామ్ ను కూడా పొట్టన పెట్టుకున్నారనీ, మన ప్రభుత్వం, మనకూటమి, మన రైతన్న నినాదంతో ముందుకు వెళుతున్నాం,నియోజకవర్గంలోని అన్ని చెరువుల కాలువలు పూడిక తీసి అన్ని చెరువులకు జలకళ తీసుకొస్తామని రాజంపేట టీడీపీ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో వీరబల్లి మండల టిడిపి అధ్యక్షుడు, దేవదాసి చెరువు నీటి సంఘం చైర్మన్ వై చర్మన్ కమిటీ మెంబర్లు, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు జనసేన మరియు బిజెపి నాయకులు పాల్గొనడం జరిగినది.



## నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి అన్ని శాఖల
# అధికారులు పనిచేయాలి

**(మొదటి పేజీ తరువాయి)**తెలిపారు. ఈ నోట్స్ లో షార్ట్ టర్మ్ టాస్క్,మీడియం టర్మ్ టాస్క్, లాంగ్ టర్మ్ టాస్క్ లను స్పష్టంగా విభజించి నివేదికలను ఇవ్వాలని తెలిపారు.సమస్యలు ఉత్పన్నమైన తరువాత స్పందించడం కాకుండా, ముందస్తు ప్రణాళికలతో సమస్యలు రాకముందే పరిష్కరించే దిశగా అధికారులు ప్రొయాక్టివ్ గా వ్యవహరించాలని ఆదేశించారు. అదేవిధంగా రాబోయే రబీ సీజన్‌కు అవసరమైన ఎరువులు, విత్తనాల ప్రణాళికలు ముందుగానే సిద్ధం చేయాలని, తద్వారా రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు.నియోజకవర్గ స్థాయిలో అధికారులు సమన్వయంతో పనులు చేయాలని తెలిపారు.జిల్లాలో తాగునీటి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్ని మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులను ఆదేశించారు.ప్రతి పంచాయతీ కార్యదర్శి, ఎంపీడీవోలు తరచుగా తాగునీటి వనరుల తనిఖీ చేయాలి. ఎస్ఓపి ప్రకారం క్లోరినేషన్, శుభ్రపరిచే చర్యలు తప్పనిసరిగా చేయాలి. ప్రతి సారి ఫోటోలు, టైమ్ స్టాంప్‌తో రికార్డులు ఉండాలని ఆదేశించారు.పైప్‌లైన్ ఎక్కడా డ్రైనేజీ లైన్‌తో కలిసిపోకూడదని, అలాంటి చోటు ఎక్కడైనా కనిపిస్తే వాటిని వెంటనే మరమ్మత్తులు చేసిన తర్వాత తాగునీటిని అందించాలని, అలాంటి పరిస్థితి ఏర్పడినప్పుడు ప్రజలకు ట్యాంకులు ద్వారా అందించాలని ఎక్కడ నీటి కొరత లేకుండా చూడాలని,ట్యాంకుల శుభ్రపరిచే పనులు రెగ్యులర్‌గా చేయాలి.పైప్‌లైన్‌లు ఎక్కడా డ్రైనేజీ పక్కన లేకుండా తాగునీరు కలుషితం కాకుండా క్లోరినేషన్ సక్రమంగా జరుగుతోంది అని నిర్ధారించు కోవాలని, త్రాగునీటి పరీక్షలు తరచుగా నిర్వహించే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. ఈ విషయంలో ఎలాంటి అలసత్యం ప్రదర్శించిన సంబంధిత మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవో గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులు పంచాయతీ కార్యదర్శి లు బాధ్యత వహించాలన్నారు. ట్రాన్స్ఫార్మర్లు డ్రైనేజీ పక్కన కానీ, సాగునీరు త్రాగునీరు ప్రవహించే చోట కానీ, చిన్నపిల్లలకు ప్రజలకు అందుబాటులో ఉండి వాటి వల్ల ప్రమాదం ఏర్పడే అవకాశాలను ముందుగానే ఏపీ ఎస్పీడీసీఎల్ అధికారులు గుర్తించి వాటిని ఎత్తును పెంచే విధంగా కానీ, కంచ నిర్మాణం చేసే విధంగా చూడాలని ప్రజలకు ఎలాంటి ప్రమాదం జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.గ్రామీణ నీటి సరఫరాపై సమీక్షిస్తూ ప్రస్తుతం చేపడుతున్న వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుపై వివిధ వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ శాఖపై సమీక్షిస్తూ ప్రధానమంత్రి కుసుం మరియు ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకాలపై వివిధ అంశాలను అడిగి తెలుసుకున్నారు. చెత్త సేకరణ పై దృష్టి సారించాలని ఐ వి ఆర్ ఎస్ కాల్స్ నందు పురోగతి సాధించాలని మండలాల ఎంపీడీవోలను ఆదేశించారు. ఈ సమావేశంలో మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, తంబళ్లపల్లి నియోజకవర్గం మండలాల ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, బి కొత్తకోట మున్సిపల్ కమిషనర్, మండల ప్రత్యేక అధికారులు, మండల అధికారులు వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీలకు అవకాశం ఇస్తే గెలుపు ఖాయం

**(మొదటి పేజీ తరువాయి)**మారుతున్న మైనార్టీల మద్దతు కూడగట్టాలంటే ఈసారి తప్పనిసరిగా పార్లమెంట్ అధ్యక్ష పదవి మైనార్టీ నాయకునికి కట్టబెడితే బాగుంటుందని, పార్టీకి తాము చేస్తున్న సేవలు, ఇతర విషయాలను దృష్టిలో ఉంచుకొని అవకాశం ఇస్తే మాత్రం తప్పనిసరిగా పార్లమెంటు పరిధిలో మైనార్టీలను ఏకం చేసి టిడిపికి మద్దతు ఇచ్చేలా కృషి చేస్తామని ముస్తాక్ అహ్మద్ తమ అభిప్రాయాలను నాయకుల వద్ద తెలియజేశారు.

**ముస్తాక్ అహ్మద్‌కు పలువురి మద్దతు,,**

మైనార్టీ నాయకుడు ముస్తాక్ అహ్మద్‌కు రోజురోజుకు మద్దతు పెరుగుతుంది. ఈయన వివాద రహితుడు కావడం, అందరి నాయకులతో మంచి సంబంధాలు ఉండడం, ముఖ్యంగా అన్నమయ్య జిల్లా మంత్రి రాంప్రసాద్ రెడ్డి మద్దతు ఉండడం, అలాగే రాజంపేట టీడీపీ ఇంచార్జి చమర్తి జగన్ మోహన్ రాజు మద్దతు ఉండడం, అలాగే పార్లమెంటు పరిధిలోని అనేక నియోజకవర్గంల నాయకులు కూడా మద్దతు ఇస్తున్నట్లు సమాచారం.ఇందుకు ప్రధాన కారణం పార్లమెంట్ పరిధిలో వైసీపీకి టిడిపికి మధ్య వస్తున్న మెజార్టీ ముస్లింలదే కావడంతో ఈ సారి అటు వైపు మొగ్గుచూపే అవకాశం ఉంటే మాత్రం ముస్తాక్ అహ్మద్ కు అవకాశాలు ఉన్నట్లు జోరుగా వార్తలు వస్తున్నాయి.మరి అధిష్టానం ఎటువైపు ఆలోచిస్తుంది అనేది త్వరలో తేలనుంది.

## జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు భారీ మేలు

**-నిరంతరం ప్రజల కోసమే కూటమి ప్రభుత్వం**

**-రాజంపేట టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి చమర్తి**



**రాజంపేట, మేజర్ న్యూస్ :** జిఎస్టి తగ్గింపుతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని, ప్రతి కుటుంబం లాభపడే అవకాశాలు మెండుగా ఉన్నాయని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు.శుక్రవారం రాజంపేట పట్టణంలోని పలు దుకాణాలలో ఆయన జిఎస్టిలో తగ్గింపు తర్వాత జరుగుతున్న పరిణామాలపై చర్చించారు. వినియోగదారులను మునుపటి ధరలను ప్రస్తుత ధరలను అడిగి తెలుసుకున్నారు. అలాగే జీఎస్టీ తగ్గింపు తర్వాత వ్యాపారాలు ఎలా ఉన్నాయని దుకాణదారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిత్యవసర ధరలతో పాటు మోటార్ వాహనాలు, వివిధ ఎలక్ట్రానిక్ ఇంకా మరెన్నో వస్తువులు తగ్గింపు అయ్యాయని,ప్రతి ఒక్కరికి జీఎస్టీ తగ్గింపు తర్వాత ఎంతో కొంత ఆదాయం మిగులుతుందని, కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ముందుకు వెళుతుందని ఆయన తెలియజేశారు. అనంతరం రాజంపేట టిడిపి ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ప్రజాభిప్రాయ సేకరణ చేశారు. ఈ సందర్భంగా పలువురు వినియోగదారులు హర్షం వ్యక్తం చేశారు.రాజంపేట ఆర్ఎస్ రోడ్డు నందు పలు షాపులను సందర్శించి,భవిష్యత్తులో మరింత మెరుగ్గా ప్రజలకు మేలు చేస్తామని కూటమి ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని ప్రజలకు చమర్తి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట రాజంపేట టిడిపి మండల అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్లు,క్లస్టర్ ఇన్చార్జిలు, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యూనిట్ ఇన్చార్జులు, బూత్ ఇన్చార్జీలు, యువకులు పాల్గొన్నారు.

## చౌడేశ్వరి అమ్మవారి జ్యోతుల ఉత్సవాలకు ఆహ్వానం



**రాజంపేట,మేజర్ న్యూస్:** రాజంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ని టిడిపి మండల నాయకుడు,కేంద్ర సహకార బ్యాంకు మాజీ డైరెక్టర్ టి.సురేంద్రా రెడ్డి,సంఘంవారిపల్లి పంచాయతీ మాజీ సర్పంచి మాడెం రఘునాథ, టిడిపి నాయకుడు గాలినాగరాజ గ్రామస్తులు సత్కరించడం జరిగినది. అనంతరం రాగిమాని దిన్నెపల్లెలో జరగనున్న చౌడేశ్వరి అమ్మవారి జ్యోతుల ఉత్సవానికి శ్రీ చమర్తి జగన్మోహన్ రాజు గారిని ఆహ్వానించారు. అంతేకాకుండా మండల, గ్రామ అభివృద్ధిపై జగన్మోహన్ రాజు గారితో కలిసి చర్చించారు. చమర్తి మాట్లాడుతూ గ్రామస్తుల ఆహ్వానం మేరకు శ్రీ చౌడేశ్వరి అమ్మవారి జ్యోతుల ఉత్సవానికి హాజరవుతానని మరియు మండల, గ్రామ అభివృద్ధికి ఆయన సహకరిస్తానని తెలపడం జరిగింది.

సూర్య
www.suryaa.com

శనివారం
27 సెప్టెంబర్ 2025

## మాజీ సీఎం జగనన్నపై ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యాఖ్యలు అర్ధరహితం

**- వైసీపీ యువ నాయకులు చిప్పిలి మల్లికార్జున రెడ్డి ఆగ్రహం**



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** ఏపీ అసెంబ్లీ సమావేశాలలో భాగంగా హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిపై చేసిన వ్యాఖ్యలు అర్ధరహితమని వైసీపీ యువ నాయకులు,మాజీ సైనికులు చిప్పిలి మల్లికార్జున రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఐదేళ్లపాటు ప్రజా శ్రేయస్సు కోసం వైసీపీ అధినేత,మాజీ సీఎం జగన్ అహర్నిశలు శ్రమించారన్నారు. అటువంటి వ్యక్తిని సైకో,వాడు,వీడు అంటూ ఏకవచనంతో సంబోధించడం బాలకృష్ణ అవివేకానికి నిదర్శనమన్నారు.అప్పట్లో సినీ రంగం అభివృద్ధి కోసం అగ్ర కథానాయకుడు చిరంజీవి నేతృత్వంలో కొంతమంది నిర్మాతలు,దర్శకులు జగన్మోహన్ రెడ్డిని కలవడం జరిగిందన్నారు.ఆయన సానుకూలంగా స్పందించి టికెట్లు పెంచుకునేందుకు అనుమతులు ఇచ్చారన్నారు.దీనిపై చిరంజీవి సైతం మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ప్రశంసించారని గుర్తుచేశారు.మాజీ సీఎంని కలవడానికి రూపొందించిన జాబితాలో బాలకృష్ణ పేరు తొమ్మిదో స్థానంలో ఉండడంతో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు.సినీ పెద్దలు రూపొందించిన జాబితాతో మాజీ సీఎంకు ఏం సంబంధం ఉందని ప్రశ్నించారు.అధికారం ఉందని విర్రవీగితే,ప్రజలు అదేరీతిలో బుద్ధిచెబుతారని ఈ విషయాన్ని బాలకృష్ణ గ్రహించాలన్నారు.ఇప్పటికైనా ఇటువంటి అసభ్య పదజాలం విడనాడి బాలకృష్ణ హుందాగా వ్యవహరించాలని హితవు పలికారు.మరోసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే వైసీపీ శ్రేణులు చూస్తూ ఊరుకోవని హెచ్చరించారు.

## కుక్కల దాడిలో చిన్నారికి గాయాలు



**సిద్ధవటం మేజర్ న్యూస్:** ఇటీవల శునకాలు దాడులు ఎక్కువైంది వీధుల్లో ఎక్కువగా తిరుగుతూ ప్రజలపై శునకాలు దాడులు చేసిన అధికారులు నియంత్రణ ధోరణి వ్యవహరించడంతో ఓ చిన్నారి శునకాల దాడితో గాయపడి కడప రిమ్స్ వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు మండలంలోని జ్యోతి గ్రామంలో శునకాలు స్వైర్య విహారం చేస్తూ గుంపులు గుంపులుగా తిరుగుతూ ప్రజలను చుట్టుముట్టి కాట్లు వేస్తున్న నియంత్రణ కట్టడిలో అధికారుల వైఫల్యం అని ప్రజలు వాపోయారు బయట ప్రాంతం నుంచి కొందరు గుర్తుతెలియని వ్యక్తులు శునకాలు తీసుకువచ్చి గ్రామంలో వదిలినట్లు గ్రామస్తులు తెలిపారు శనివారపు వెంకట సాత్విక్ రెడ్డి (4) అనే చిన్నారిపై పిక్కలపై మరియు శరీర భాగంలో శునకాలు కాట్లు వేయడంతో మెరుగైన వైద్య సేవలు కోస బాలుడు తల్లిదండ్రులు,కడప రిమ్స్ వైద్యశాలకు తరలింపు చేశారు శునకాల దాడులతో వీధుల్లోకి వెళ్లాలంటే భయం భయం గా ఉందంటూ ఆ ప్రాంత ప్రజలు తెలిపారు రాత్రి వేళల్లో ద్విచక్ర వాహనంలో వెళ్లే ఇతర ప్రాంతాల పల్లె ప్రాంతాల ప్రజలపై శునకాలు వెంబడించి దాడి చేస్తున్నాయి అధికారులు తక్షణమే స్పందించి శునకాలను బంధింపు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు తెలిపారు

## నేడు యర్రాతివారిపల్లిలో వైకాపా విస్తృతస్థాయి సమావేశం

**- జయప్రదం చేయాలని నియోజవర్గం బూత్ కమిటీ అధ్యక్షుడు రెడ్డిహరి పిలుపు**



బి.కొత్తకోట,మేజర్ న్యూస్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో నేడు అనగా (శనివారం) ఉదయం 9-30 గంటలకు సదుం మండలం, యర్రాతివారిపల్లిలో పుంగనూరు నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం జరుగునని తంబళ్లపల్లి నియోజవర్గం బూత్ కమిటీ అధ్యక్షుడు రెడ్డిహరి పేర్కొన్నారు.ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పార్టీకో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణ రెడ్డి హాజరవుతారన్నారు. రాష్ట్రస్థాయి ముఖ్య నాయకులు మరియు చిత్తూరు,అన్నమయ్య, తిరుపతి జిల్లాల నియోజకవర్గ సమన్వయకర్తలు పాల్గొంటారు.కావున వైసిపీలో నూతనంగా ఎన్నికైన కమిటీల అధ్యక్షులు,సభ్యులతో సహా వైఎస్సార్ కాంగ్రెస్ కార్యకర్తలు,టౌన్ పార్టీ అధ్యక్షులు,ఎంపీపీలు, జెడ్పీటీసీలు,మున్సిపల్ చైర్మన్,ముఖ్య నాయకులు పెద్దఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## వైకాపా విస్తృతస్థాయి సమావేశానికి తరలిరండి

**- వైకాపా యువ నాయకుడు ముజీబ్ షేక్ పిలుపు**



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి,వైకాపా అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో నేడు అనగా (శనివారం) ఉదయం 9-30 గంటలకు సదుం మండలం,యర్రాతివారిపల్లిలో పుంగనూరు నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం జరుగునని బి.కొత్తకోటకు చెందిన యువ నాయకుడు ముజీబ్ షేక్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్టీ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణ రెడ్డి హాజరవుతారన్నారు.అదే విధంగా రాష్ట్రస్థాయి ముఖ్య నాయకులు మరియు చిత్తూరు,అన్నమయ్య,తిరుపతి జిల్లాల నియోజకవర్గ సమన్వయకర్తలు పాల్గొంటారు.కావున వైసిపీలో నూతనంగా ఎన్నికైన కమిటీల అధ్యక్షులు,సభ్యులతో సహా వైఎస్సార్ కాంగ్రెస్ కార్యకర్తలు,టౌన్ పార్టీ అధ్యక్షులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు,మున్సిపల్ చైర్మన్,ముఖ్య నాయకులు పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఉమ్మడి చిత్తూరు జిల్లాలో వైఎస్ఆర్సిపి బలోపేతానికి చేపట్టాల్సిన కార్యాచరణపై ఈ సమావేశంలో చర్చించడం జరుగుతుందన్నారు.

# ఒంటిమిట్ట చెరువు జలాల మధ్యలో కోదండ రామయ్య విగ్రహం ఏర్పాటుకు టిటిడి నిర్ణయం

**-ఏకశిలా నగరాన్ని పర్యాటక. ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేయాలని టీటీడీ నిర్ణయం**

**- రామయ్య పాద స్పర్శతో పునీతమైన ఒంటిమిట్ట చెరువు జలాల మధ్య 600 అడుగుల విగ్రహం ఏర్పాటు**



**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్:** ఆంధ్ర భద్రాద్రిగా విరాజిల్లుతున్న ఏకశిలా నగరం ఒంటిమిట్ట లో కోదండ రామయ్య పాద స్పర్శతో పునీతమైన ఒంటిమిట్ట ను జాతీయ పర్యాటక ఆధ్యా తిక కేంద్రంగా అభివృద్ధి చేయాలని తిరుపతి తిరుమల దేవస్థానమునకు నియమించిన నిపుణుల బృందం ప్రతిపాదించింది భక్తుల మనసులు దోచేలా ఒంటిమిట్ట చెరువు జలాలమధ్యలో ఎత్తయిన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. కోదండ రామయ్య క్షేత్రం చెంత ఉన్న తటాకం జలాల మధ్యలో 600 అడుగుల ఎత్తులో ఆకర్షణీయంగా ఏర్పాటు చేయాలని కొత్త బృహత్తర ప్రణాళికతో ప్రతిపాదించారు. విజయవాడకు చెందిన స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ నిపుణులు ఇటీవలే టీటీడీ అధికారులకు సమగ్ర నివేదిక సమర్పించారు. రానున్న 30 సంవత్సరాల లో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని కసరత్తు చేశారు కడప రేణిగుంట జాతీయ రహదారి, చెన్నై- ముంబై రైలు మార్గం మధ్యలో చెరువు ఉంది అందులో రామయ్య నిలువెత్తు విగ్రహం ఏర్పాటుచేసి దర్శన భాగ్యం కోసం వస్తున్న పర్యాటకుల మోము మురిసిపోయేలా ఈ ప్రాంతాన్ని సుందరంగా అభివృద్ధి చేయాలని ప్రస్తావించారు అనేక అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ఏకశిలా నగరం రూపులేఖలు మార్చేలా ప్రణాళిక రూపొందించారు.

# రాజకీయ, సినీరంగాలలో జనసేనానికి విశేష ఆదరణ

**- వర్ధమాన రాజకీయాల్లో పవన్ కళ్యాణ్ ఓ సంచలనం**

**- జనసేన వీరమహిళ భారతి ప్రశంసలు**



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** వర్ధమాన రాజకీయాల్లో జనసేన పార్టీ అధినేత,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఓ సంచలనమని అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణానికి చెందిన వీర మహిళ భారతి పేర్కొన్నారు.ఈ సందర్భంగా శుక్రవారం ఆమె మాట్లాడుతూ అతితక్కువ కాలంలోనే దేశ రాజకీయాలను ఆకర్షించారన్నారు.2024 ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో 100 శాతం స్ట్రైక్ రేటుతో తమ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడమే భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రశంసలు అందుకోవడమే ఇందుకు నిదర్శనమన్నారు.కూటమి విజయంలో కీలకంగా వ్యవహరించి,రాష్ట్ర అభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారన్నారు.అటు సినీ రంగంలో విశేషమైన ఆదరణ కలిగిన కథానాయకుడిగా ఆయనకు గుర్తింపు ఉందన్నారు.హరిహర వీరమల్లు,ఇటీవల విడుదలైన ఓజీ సినిమాలు దిగ్విజయం సాధించడం ఆయన అభిమానులు,జనసైనికుల్లో ఉత్సాహం నింపిందన్నారు. రాజకీయంలో ఎంతో బిజీగా ఉన్నప్పటికీ సినీరంగంలో ఆయన అద్భుతంగా రాణిస్తున్నారని కొనియాడారు.పవన్ కళ్యాణ్ ఆశయాలను, జనసేన సిద్ధాంతాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తామని తద్వారా మదనపల్లె నియోజక వర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు.విలువలతో కూడిన రాజకీయాలు,నీతి నిజాయితీ పవన్ కళ్యాణ్ వ్యక్తిత్వమన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వ నిర్ణయాలలో పవన్ కళ్యాణ్ అభిప్రాయాలు తీసుకోవడం ఆయన పనితీరుకు నిదర్శనమన్నారు.ఆయన నాయకత్వంలో పనిచేయడం గర్వంగా ఉందన్నారు.మదనపల్లి నియోజకవర్గంలో జనసేన పార్టీని సమిష్టి కృషితో దిగ్విజయంగా ముందుకు నడిపించేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తామని ఆమె స్పష్టం చేశారు.

# ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 10 వేల సీట్ల పెంచడం హర్షనీయం

**-ఏపీ ప్రభుత్వ మెడికల్ కాలేజీల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు మంజూరు చేయాలి**

**-రాయచోటి మండల లీగల్ సర్వీసెస్ కమిటీ మాజీ సభ్యులు యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి డిమాండ్**



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** దేశంలోని ప్రభుత్వ వైద్య కళాశాలల్లో మరో 10 వేల సీట్లు పెంచాలని కేంద్ర మంత్రివర్గం నిర్ణయించడం పట్ల రాయచోటి మండల లీగల్ సర్వీసెస్ కమిటీ మాజీ సభ్యులు యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి శుక్రవారం ఒక పత్రిక ప్రకటన ద్వారా హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం వల్ల వైద్యవిద్య సామర్థ్యం పెరిగి ఎక్కువ మంది స్పెషలిస్ట్ వైద్యులు అందుబాటులోకి వస్తారని, అన్ని ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఆ మేరకు కొత్త విభాగాలు ప్రవేశపెట్టడానికి వీలవుతుందని కేంద్ర ప్రభుత్వం తదనుగుణమైన మౌలిక వసతుల కల్పనకు రూ.15,034 కోట్లు ఖర్చు చేయనున్నట్లు ప్రకటించడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం వైద్య సేవల విస్తరణలో భాగంగా 2028-29 నాటికి దేశంలోని అన్ని ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 5 వేల పీజీ, 5,023 ఎంబీబీఎస్ సీట్లను పెంచడం, ఒక్కో సీటు మౌలిక వసతుల కల్పనకు ఇదివరకు రూ.1.20 కోట్లు ఖర్చు చేయగా, ఈసారి దాన్ని రూ.1.50 కోట్లకు పెంచుతున్నట్లు నిర్ణయించడం పట్ల వైద్య విద్యా రంగంలో ఉన్న వ్యక్తులు ఆనందం వ్యక్త చేస్తున్నట్లు ఆయన తెలిపారు.అయితే పిపిపి పేరుతో ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ఏపీ ప్రభుత్వం ప్రైవేటు పరం చేయడాన్ని కేంద్ర ప్రభుత్వ నిలుపుదల చేయడంలో విఫలం చెందడంతో ఆయన విచారం వ్యక్తంచేశారు.పేద, మధ్యతరగతికి చెందిన ఆశావహులుకు వైద్య విద్య దూరం కాకుండా చూడాలని, ఉచిత వైద్య సేవలు ప్రభుత్వం నుంచి పేద, మధ్యతరగతి ప్రజలతో పాటు అన్ని వర్గాల ప్రజలకు అందేటట్లు చూడాలని, వైద్య విద్య పోంది ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం ఎదురు చూస్తున్న యువతకు ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు (పిపిపి) పరం చేసి అన్యాయం జరగకుండా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఏపీ ప్రభుత్వ మెడికల్ కాలేజీల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో నిధులు మంజూరు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

సూర్య www.suryaa.com
శనివారం 27 సెప్టెంబర్ 2025

# యువ పౌరుల కోసం ఆర్థిక విద్యపై అతిథి ఉపన్యాసం




**రాజంపేట,మేజర్‌న్యూస్ :** రాజంపేటలోని అన్నమాచార్య యూనివర్సిటీ మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సెక్యూరిటీస్ మార్కెట్స్ (ఎన్ఐఎస్ఎం) మరియు కోటక్ సెక్యూరిటీస్ ప్రాయోజకత్వంతో"యువ పౌరుల కోసం ఆర్థిక విద్య" అనే అంశంపై శుక్రవారం అతిథి ఉపన్యాసం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి డా. జె. మూర్తి, సెక్యూరిటీస్ మార్కెట్ ట్రైనర్ – ఎస్‌సిబిఐ పిఇఎస్ యూనివర్సిటీ(బెంగళూరు) ప్రొఫెసర్ ముఖ్య వక్తగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డా. మూర్తి విద్యార్థులకు షేర్ మార్కెట్లు, బాండ్లు, మ్యూచువల్ ఫండ్లు, సిస్టమాటిక్ ఇన్వెస్ట్మెంట్ ప్లాన్స్ , పెట్టుబడుల్లోని ప్రమాదం –లాభం సంబంధం, పెట్టుబడుల విభజన, ప్రాథమిక మరియు ద్వితీయ మార్కెట్లు,సెబీ పాత్ర వంటి అంశాలను సులభమైన ఉదాహరణలతో వివరిస్తూ ఆర్థిక సాక్షరత అవసరాన్ని చర్చించారు. విద్యార్థులుఆసక్తిగాప్రశ్నలుఅడిగిస్టాక్‌ట్రేడింగ్, పోర్ట్‌ఫోలియో మేనేజ్ మెంట్, సురక్షిత పెట్టుబడులు వంటి విషయాలపై తమ సందేహాలను వ్యక్తం చేశారు. ప్రతి ప్రశ్నకు సమగ్ర సమాధానం ఇస్తూ, డా. మూర్తి చిన్న మొత్తంలోనైనా క్రమబద్ధమైన పెట్టుబడులు ప్రారంభించడం భవిష్యత్తులో ఆర్థిక స్థిరత్వానికి దారితీస్తుందని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఆర్థిక విద్య ప్రాధాన్యతపై అవగాహన పెరిగిందని,ఇదివారినిభవిష్యత్తులోబాధ్యతాయుతమైన పెట్టుబడిదారులుగాతీర్చిదిద్దడంలోసహాయపడుతుందనిమేనేజ్‌మెంట్ విభాగాధిపతిడాటి.నవనీతపేర్కొన్నారు. ఈ ఉపన్యాసానికి మేనేజ్‌మెంట్ విభాగ అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై లబ్ధి పొందారు.

# మహిళామండలి వారి ఆధ్వర్యంలో వెండి కమలం బహుకరణ ఆర్యవైశ్య సంఘానికి



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు శ్రీ ఆర్యవైశ్య మహిళా మండలి వారు 2022వ సంవత్సరము నుండి 2025వ సంవత్సర వరకు శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారికి సేవలు దేవస్థానము పూజా కార్యక్రమాలు,దిగ్విజయంగాపూర్తి చేసి వారు ఆధ్వర్యంలో అమ్మవారికి రజిత(వెండి)కమలము250గ్రాములభక్తితోఅమ్మవారికి సమర్పించడం అయినది. ఈ కార్యక్రమమును మహిళా మండలి అధ్యక్షురాలు పాలకమండలి సభ్యులుకమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొనిఆర్యవైశ్యసంఘం వారికి అప్పగించడమైనది. మహిళా మండలి వారికి, ఆర్యవైశ్య సంఘం తరఫున ధన్యవాదములు తెలిపారు.

# నూతన ఎంపిడిఓ అబ్దుల్ షుకూర్‌కి శుభాకాంక్షల వెల్లువ

**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** తంబళ్లపల్లి నియోజకవర్గం,బి.కొత్తకోట మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా అబ్దుల్ షుకూర్ ఇటీవల బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న కృష్ణవేణి బదిలీపై వెళ్లడంతో ఆమె స్థానంలో మదనపల్లిలో డిప్యూటీ ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న ఈయన పదోన్నతిపై బి.కొత్తకోట మండల ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టారు. ఈ నేపథ్యంలో శుక్రవారంనూతనఎంపీడీఓఅబ్దుల్‌షుకూరునిఎంపీపీ లక్ష్మీ నరసమ్మ, జడ్పీటీసీ రామచంద్ర యాదవ్,వైస్ ఎంపీపీ ఖాదర్ వలి,సర్పంచులు, రుక్మిణి అమర్నాథ్ రెడ్డి,సాంబశివ,రమణ,చంద్ర, లక్ష్మీనారాయణ, ఎంపీటీసీలు,రామసుబ్బారెడ్డి,సుబ్బయ్యనాయుడు, రమాదేవి, ఈశ్వరమ్మ, నియోజవర్గం బూత్ కమిటీ అధ్యక్షుడు రెడ్డి హరి,ఎంఈఓ రెడ్డి శేఖర్, సచివాలయ సిబ్బంది,మండల స్థాయి అధికారులు శాలువాలతోసన్మానించి,పుష్పగుచ్చాలుఅందజేసి శుభాకాంక్షలు తెలి పారు.



ఈ సందర్భంగా నూతన ఎంపీడీఓ మాట్లాడుతూ మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. అన్నిశాఖల అధికారులతోకలిసిసమన్వయంతో ముందుకు సాగుతానన్నారు. అదేవిధంగాతనకుశుభాకాంక్షలుతెలిపిన మండల స్థా యి అధికారులు,ప్రజాప్రతినిధులకుకృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.

# రైల్వే కోడూరులో ఎస్వీ కన్స్ట్రక్షన్ ఆర్ఎంసి ప్లాంట్ ప్రారంభోత్సవం




**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరులో ముక్కా వరలక్ష్మిచేతులమీదుగాగోపూజతోఎస్వీకన్స్ట్రక్షన్ వారి నూతన ఆర్ఎంసి ప్లాంట్ ప్రారంభించారు. చిట్వేల్ మండలం రాజగుంట గ్రామ పంచాయతీ రాజుకుంట నరసింహ ఆహ్వానం మేరకు స్థానిక పట్టణ ఆవరణలో ఎస్వీ కన్స్ట్రక్షన్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన ఆర్ఎంసి ప్లాంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జీ ,కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి రిబ్బన్ కట్ చేసి ప్లాంట్‌ను ప్రారంభించారు. అనంతరం ఆమె గోపూజ నిర్వహించి, ఈ కొత్త ప్లాంట్ యజమానులు స్వయం అభివృద్ధికి దోహదం చేయాలని ఆకాంక్షించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కోడూరు పరిసర ప్రాంతాల్లో నిర్మాణ రంగానికి ఈ కొత్త ఆర్ ఎం సి ప్లాంట్ కీలక మైలురాయిగా నిలిచిపోతుందని అన్నారు. ఇటువంటి స్వయంఉపాధిఅవకాశాలనుమరింతగాప్రోత్సహిస్తే యువతకు ఉద్యోగ అవకాశాల సృష్టి ఉంటుంది అని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ ఆసుపత్రుల అధిక వసూళ్లని అరికట్టేందుకు చర్యలు చేపట్టాలి

– అసెంబ్లీలో మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా ప్రసంగం



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరు దారుణంగా ఉందని ప్రయివేట్,కార్పొరేట్ ఆసుపత్రులలో ఓపెన్ ఆర్ట్ సర్జరీ,అఫెండెక్స్ ఆఫర్ ఆపరేషన్ల పేరుతో నిరుపేదల వద్ద లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నారని,ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరుపై,ప్రయివేట్ ఆసుపత్రుల ఫీజు వసూళ్ల తీరుపై ప్రభుత్వం తరఫున పర్యవేక్షణఅధికారులు నియమించి పేదలను కాపాడాలని ఎమ్మెల్యే షాజహాన్ బాషా శుక్రవారం ఏపీ అసెంబ్లీలో ప్రస్తావించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సీఎం చంద్రబాబు నాయుడు పేదలకు ఎమ్మెల్యేల ద్వారా సహాయం అందిస్తున్నారని,లేకుంటే మరింత మంది ప్రాణాలు కోల్పోవాల్సిన పరిస్థితి వస్తుందని,మెరుగైన వైద్య సేవల కోసంఆస్తులు,ఇండ్లు ఆస్తులు అమ్ముకోవాల్సిన పరిస్థితి వచ్చేదని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ ఆసుపత్రుల అధిక వసూళ్లను కట్టడి చేసేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ




**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు టీడీపీ కార్యాలయంలో శుక్రవారం తంబళ్లపల్లె నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి ఆదేశాల మేరకు ఆయన సతీమణి దాసరిపల్లి కల్పనా రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కల్పనా రెడ్డి మాట్లాడుతూ తంబళ్లపల్లె నియోజకవర్గం చెందిన పలువురు అనారోగ్యానికి గురవడంతో వారి కుటుంబ సభ్యులు సీఎం రిలీఫ్ ఫండ్ నుండి నారా చంద్రబాబు నాయుడు కుటుంబంలో పెద్ద కొడుకుగా ఆదుకుంటానని మాట ఇచ్చిన ప్రకారం తంబళ్లపల్లె నియోజకవర్గంలో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సీఎం రిలీఫ్ 26 చెక్కులు 20,55,685/- లక్షలు రూపాయలు ఆసుపత్రి ఖర్చులకోసం ముఖ్యమంత్రి సహాయనిది నుండి అందజేశారనితెలిపారు. కార్యక్రమంలోనియో జకవర్గంలోనిమస్తాన్‌రెడ్డి,శ్రీనివాసులు, గణేష్, రామాంజులు,గంగాధర్,భాస్కర్ నాయుడు, సోమశేఖర్,కూటమినాయకులు పాల్గొన్నారు.

# బద్దిపల్లి హౌసింగ్ కాలనీకి శరవేగంగా రహదారి పనులు

– బి.కొత్తకోట మునిసిపల్ అధికారుల పర్యవేక్షణ



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** తంబళ్లపల్లి నియోజకవర్గం,బి.కొత్తకోట బద్దిపల్లి హౌసింగ్ కాలనీకి తాత్కాలిక రహదారి పనులు శరవేగంగా జరుగు తున్నాయి.జిల్లా గృహ నిర్మాణశాఖ పి.డిరమేష్‌రెడ్డి ఆదేశాల మేరకు తాత్కాలిక రహదారి నిర్మాణ పనులను శుక్రవారం నగర పంచాయతీ కమిషనర్ జీ.వి పల్లవి,అర్బన్‌హౌసింగ్‌జియా ఫుజైల్, హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ అలీ ఖాన్ పర్యవేక్షించారు. ఇదివరకు లబ్ధిదారులు గృహాలు నిర్మించుకోవాలంటే రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడేవారు. తాత్కాలిక రహదారి నిర్మాణంతో రాకపోకలకు ఎటువంటి ఇబ్బంది లేదు. బద్దిపల్లి హౌసింగ్ కాలనీలో రోడ్లు,కరెంటు,నీటి సౌకర్యం అన్ని ఏర్పాట్లు ఉన్నాయని లబ్ధిదారులు పూర్తిస్థాయిలో గృహాలు నిర్మించుకోవచ్చని అధికారులు తెలిపారు. అసంపూర్తిగా ఉన్న గృహాలు పూర్తి స్థాయిలో నిర్మించాలని కమ్మి,సిమెంటు పూర్తి స్థాయిలో నిలువ ఉన్నాయని,సకాలంలో లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో బిల్లులు కూడా మంజూరు చేస్తున్నామని,ఇంకా ఏవైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని అధికారులు తెలిపారు.



# శ్రీ మహాలక్ష్మి అలంకారంలో దర్శనమిచ్చిన కన్యకా పరమేశ్వరి దేవి



– ఆధ్యాత్మిక వాతావరణంలో శరన్నవరాత్రి వేడుకలు

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మదనపల్లి పట్టణం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు అధ్యాత్మిక వాతావరణంలో శరన్నవరాత్రి వేడుకలు కొనసాగుతున్నాయి.ఆర్య వైశ్యసంఘం అనుబంధ సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు శ్రీమహాలక్ష్మి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.శుక్రవారం అమ్మవారి దర్శనం కోసం పెద్దఎత్తున భక్తులు,పుర ప్రజలు తరలి రావడంతో ఆలయయం కిక్కి రిసింది. భక్తులందరు తీర్థ ప్రసాదాలు స్వీకరించి కృపాక టాక్షానికి పాత్రు లయ్యారు.దసరా వేడుకలను పురస్కరించుకొని ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలు వివిధ రకాల పుష్పాలు, పూలమాలలతో శోభాయమా నంగా అలంకరిం చారు.ఆలయంలో ఉదయం నుంచి రాత్రి వరకు నిత్యపూజలు, హెూమాలు, అభిషేకాలు కొనసా గాయి.అలాగే త్రిపురాంబ గ్రూప్ వారిచే ముత్యాల లక్ష్మీదేవి అలంకరణ, చిన్నారుల నృత్య ప్రదర్శన విశేషంగా ఆకట్టు కుంది.గ్రూప్ లీడర్లు డి.శోభా రాణి,యం.విశాల పర్యవేక్షణలో ఈ కార్యక్రమాలు జరిగాయి. అదేవిధంగా సారే కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో వాసవీ భవనం వీధి,నెహ్రూ బజార్,కోట వీధి,ఆర్.ఆర్.వీధి,సిపాయి వీధిల మీదుగా నిర్వహించారు.శనివారం ఆల యంలో అమ్మవారు శ్రీ వారాహి దేవి అలం కారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

# శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో వైభవంగా నవరాత్రి ఉత్సవాలు

– వెండికవచం అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారు



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** నీరుగట్టువారిపల్లెలోవెలసిన దసరా (శరన్నవరాత్రి) ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా నాలుగవ రోజైన శుక్రవారం శ్రీ చౌడేశ్వరి అమ్మవారు భక్తులకు వెండికవచం అలంకారంలో దర్శనమిచ్చారు.శుక్రవారం అమ్మ వారి ఆల యానికి పెద్ద సంఖ్యలో భక్తులు,పుర ప్రజలు చేరుకొని,అమ్మవారిని దర్శించుకుని కృపా కటాక్షానికిపాత్రులుఅయ్యారు.ఆలయంలో ఆలయ అర్చకులుసతీష్‌శర్మఆధ్వర్యంలోపంచా మృతా భిషేకము,తీర్థప్రసాద వినియో గము, అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు,మహా మంగళ హారతిని అత్యంత భక్తిశ్రద్ధల నడుమ నిర్వహిం చడం జరిగింది.అలాగేశనివారంఅమ్మవారు అన్నపూర్ణే శ్వరిఅలంకారంలోభక్తులకు దర్శనం ఇవ్వను న్నారు. ఆలయ కమిటీ అధ్యక్షులు పురాణం చంద్ర శేఖర్,కమిటీ గౌరవ అధ్యక్షులు మోడెం వెంకట రమణ,గౌరవ ఉపాధ్యక్షులతో పాటు కోశాధికారి రామిశెట్టి రత్నమయ్య,కార్యదర్శి పవన్ కుమార్ పాలకవర్గం సభ్యుల సంయుక్త ఆధ్వర్యంలో ఈ వేడుకలువిజయవంతంగాకొనసాగుతున్నాయి. ఈ సందర్బంగావారుమాట్లాడుతూదసరా శరన్నవరాత్రి వేడుకలలో భక్తాదులు శ్రీ చౌడేశ్వరి దేవినిదర్శిం చుకునిఆయురారోగ్యాలు,అష్టైశ్వర్యాలు పొందాలని ఆకాంక్షించారు.ఈవేడుకల్లోభక్తులంతాభాగ స్వాములైఉత్సవాలనివిజయవంతంచేయాలని కోరారు.

# టమోటా రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలి



– మార్కెట్ యార్డ్ చైర్మన్ మాలతి

**కలికిరి మేజర్‌న్యూస్:** టమోటా రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని మండి యజమానులకు మార్కెట్ కమిటీ చైర్మన్ మాలతీ సూచించారు. శు క్రవారం కలికిరి అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఉదయం 6 గంట లకు టమోటా మార్కెట్ యార్డ్‌లో వేలం ప్రక్రియను పరిశీలించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులుతలెత్తకుండా చూడాలని, మండి యజ మాను లు రైతులు పట్ల న్యాయ బద్దంగా వ్యవహరించాలని తెలిపారు. ఈ సంద ర్భంగా రైతులను అడిగి వారి సమస్యలను తెలుసుకున్నారు. పారదర్శకంగా వేలం నిర్వహించే విధంగా , రైతులకు సరైన ధర అందేలా చర్యలు తీసుకుం టామని భరోసా ఇచ్చారు. మార్కెట్ కమిటీ చైర్మన్ మాలతీ మాట్లాడుతూ మార్కెట్ యార్డుకువచ్చినరైతులుఎటువంటిఇబ్బందులుఎదుర్కోరాదని, వారికితగిన మద్దతుఅందేలా మండి యజమానులు వ్యవహరించాలని, ఏవైనా సమస్యలు ఉంటే రైతులు నేరుగా కమిటీకి తెలియ జేయాలి అని అన్నారు.ఈ పరిశీలన అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శ్రీనివాస్ వర్మ, రాంబాబు పాల్గొన్నారు. రైతులకుతగినసహకారంఅందించేందుకుకట్టుబడి ఉన్నామని వారు తెలిపారు.

# మిట్స్ యూనివర్శిటిలో ఆకట్టుకున్న ఇన్వెస్టిచర్ వేడుక



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపం లోని మిట్స్ (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నా లజీఅండ్ సైన్స్) డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ (ఎస్‌ఏసీ) 2025 – 26 విద్యా సంవత్సరానికి యూనివర్సిటీ కార్యకలా పాల కొరకై స్టూడెంట్ ప్రతినిధులను విద్యార్థులు ఎంచుకోవడం జరిగిందని యూనివర్సిటీ ఉపకు లపతి డాక్టర్ సి.యువరాజ్ అన్నారు.ఇందులో భాగంగాశుక్రవారంయూనివర్సిటీనందు ఇన్వెస్టిచర్ వేడుకను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ సి.యువరాజ్ మాట్లాడుతూ మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ లోని స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ (ఎస్‌ఏసీ) విద్యార్థులలో నాయకత్వం,సృజనాత్మకత మరియు సహకారాన్ని పెంపొందించడానికి ఒక డైనమిక్ వేదికగా పనిచేస్తుందని,ఇది క్యాంపస్‌లో వివిధ విద్యార్థులనేతృత్వంలోనిక్లబ్‌లు,కౌన్సిల్‌లు మరియు సాంస్కృతిక,సాంకేతిక సామాజిక కార్యక్రమాలను సమన్వయం చేసే మరియు పర్యవేక్షించే కేంద్ర సంస్థ అని ఆయన అన్నారు.ప్రతి సంవత్సరము ఈ స్టూడెంట్ యాక్టివిటీ సెంటరుకు విద్యార్థులు నాయ కులను సెలెక్ట్ చేసుకోవడం ఆ విద్యార్థులు నాయకత్వం,జట్టు కృషి మరియు సమగ్ర విద్యార్థి అభివృద్ధిని పెంపొందించడంలో విద్యార్థి కార్యకలా పాల కేంద్రం యొక్క ప్రాముఖ్యత ఎంతో ఉంద న్నారు.కొత్తగా ఎన్నికైన విద్యార్థి ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.విద్యార్థులకు స్ఫూర్తినిచ్చేవిగా మరియు మార్గనిర్దేశం చేసేవిగా ఈ న్యాయకత్వ లక్షణాలు ఉండాలని,వారు తమ బాధ్యతలను



దార్శనికతనిబద్ధతతో నిర్వర్తించడంలో నిమగ్నమ వ్వాలని ఆయన అన్నారు.స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ ప్రెసిడెంటుగా వి.హర్షవర్ధన్ మరియు సీనియర్ వైస్ ప్రెసిడెంటుగా జయరాం రెడ్డి నియమితులయ్యారని ఆయన అన్నారు. స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ సెక్రటరీ మహేష్ జాయింట్ సెక్రటరీగా కృపాంజలి ట్రెజరరుగా అఖిలేశ్వరిలు నియమితులయ్యారనివీరికిఅభినందనలు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్‌ప్రదీప్‌కుమార్,ప్రిన్సిపాల్ డాక్టర్ రామనా థన్,సాక్ కో–ఆర్డినేటర్ డాక్టర్ జి.రెడ్డి హేమంత, నవీన్,షాయిజ్ అహమ్మదులు పాల్గొన్నారు.

# పంచాయతీలో నీటి కొరత లేకుండా చూడడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

గుడిబండ తెలుగుదేశం పార్టీ నాయకులు ఆనంద రెడ్డి



**కలకడ,మేజర్‌న్యూస్:** గుడిబండ పంచాయతీలో ప్రజలు నీటి కొరతతో ఇబ్బంది పడుతున్నటువంటి పరిస్థితుల్లో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఆనంద రెడ్డి చొరవతో పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఎంపీడీవో భాను ప్రకాష్ గుడిబండ గ్రామంలో కొత్త బోరు తో పాటు ఇంతకుముందు ఉన్నటువంటి బోర్లు రిపేర్లు ఉన్నటువంటి పరిస్థితిలో ఆ రెండు బోర్లను రిపేర్ చేపించి కొత్త బోరుకు మోటార్ బిగించి గ్రామానికి నీరు అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో నీటి కొరత లేకుండా చూడడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని దీని కోసం గుడిబండ పంచాయతీ పై ప్రత్యేక చొరవ చూపించిన ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఎల్‌ఎం వెంకటేష్ మరియు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మైనారిటీనాయకుడు రహంతుల్లాను పరామర్శించిన శ్రీకాంత్ రెడ్డి



**సంబేపల్లె మేజర్‌న్యూస్ :** సంబేపల్లి మండలం శెట్టిపల్లె కస్పాలో వైఎస్ఆర్ సిపి మైనారిటీ నాయకుడు రహంతుల్లాను శుక్రవారం వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి పరామర్శించారు. కాలు విరిగి చికిత్స పొంది ఇంటివద్ద విశ్రాంతిపొందుచున్నఅతని నివాసానికి శ్రీకాంత్ రెడ్డి వెళ్లి ఆరోగ్య పరిస్థితులనడిగితెలుసుకున్నారు.పూర్తి ఆరోగ్యంగా త్వరగా కోలుకోవాల న్నారు.మాజీడిసిఎంఎస్‌చైర్మన్‌ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి,మాజీ జెడ్‌పిటిసి గొర్ల ఉపేంద్రారెడ్డి,మాజీఎంపీపీనాగిరెడ్డి,మాజీఎంపిటీసీశివయ్య, వైసిపినాయకులు వాయల్పాటిఆనందరెడ్డి, శంకరయ్యానాయుడు,జయనారాయణరెడ్డి పాల్గొన్నారు.

# వేంపల్లె మస్జిద్-ఎ-సిద్దిక్‌లో ప్రత్యేక ప్రార్థనలు

– హాజరైన మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** మండలంలోని వేంపల్లి మస్జిద్–ఎ–సిద్దిక్‌లో ముస్లింలు శుక్రవారం ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.స్థానికుల ఆహ్వానం మేరకు ఈ ప్రార్థనలలో మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పాల్గొన్నారు.ముందుగా వైసిపి నాయకులు,స్థానికులు నిస్సార్ అహమ్మదుకు అపూర్వ స్వాగతం పలికారు.మతప్రార్థనలకు శుక్రవారం పవిత్రమైందన్నారు.ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొని, మతపెద్దల తో చర్చించారు.స్థానిక ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు.ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజల పక్షాన వైఎస్ఆర్సిపి పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అల్లాబకాష్,రహీమ్ సాబ్,ఇనాయతుల్లా, యూనస్,నూర్ మొహిద్దీన్,జబివుల్లా,ఖిజార్ ఖాన్,జైనుద్దీన్, సత్తార్,ఫక్రుద్దీన్, యాసిన్, అబ్దుల్లా,రియాజ్,ఫయాజ్,నాసిర్,నవాజ్,ఇస్మాయిల్ పాల్గొన్నారు.



## సీజన్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండండి

### మంటపంపల్లి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ చంద్రిక



**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్ :** ఒంటిమిట్ట మండలంలోని మంట పంపల్లి లో గల డాక్టర్ వైఎస్ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ చంద్రిక మాట్లాడుతూ వాతావరణం మార్పుల్లో భాగంగా సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తగు సూచనలు సలహాలు తీసుకోవాలని సీజన్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సలహాలు సూచనలు ఇచ్చారు వాతావరణ మార్పుల్లో భాగంగా సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి పరిసర ప్రాంతాలను శుభ్రంగా పెట్టుకొని జాగ్రత్త వహించాలని దోమలు నివారణ కొరకై పూల మొక్కల్లో గృహాల పరిసర ప్రాంతాల్లో నీరు నిలువ లేకుండా చూడాలని గ్రామాల్లో అపరిశుభ్రత ఉండడం వల్ల సీజన వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందని దానివల్ల దోమలు ఉత్పత్తి చెంది విష జ్వరాలు సోకే ప్రమాదం ఉందని అపరిశుభ్రత లేకుండా చూడాలని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## మూడు రోడ్ల కూడలిలో మొరాయించిన లారీ



**ములకలచెరువు, మేజర్‌న్యూస్** : ములకలచెరువు మండల కేంద్రంలోని మూడు రోడ్లు కూడలిలో శుక్రవారం ముద్దనూరు నుండి బెంగళూరుకు వెళుతుండగా ఒక్కసారిగా లారీ మొరాయించడంతో నాలుగు గంటలపాటు అక్కడే ఆగిపోయి ట్రాఫిక్ స్తంభించింది. ఈ మార్గంలో నడిచే వాహనాలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఎస్సై నరసింహుడు చొరవ తీసుకుని మొరాయించిన లారీకి మరమ్మత్తులు చేయించి పక్కకు తొలగించారు.

## దిండు వారి ఓణీల ఫంక్షన్‌లో మాజీ ఎమ్మెల్సీ బత్యాల



**రైల్వేకోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు పట్టణం బలిజవీధిలో ఉన్న శ్రీ గంగమ్మ తల్లి బత్యాల భవన్ కళ్యాణ మండపం నందు శుక్రవారం జరిగిన దిండు చెంచురామయ్య విజయలక్ష్మి కుమార్తె దిండు వేదశ్రీ ఓణీల ఫంక్షన్లో పాల్గొని ఆ పాపని వారి కుటుంబ సభ్యులను శాలువాతో సత్కరించిన మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయలుపాల్గొనిపాపను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పశుసేవే పరామావది

### ఏ.డి. శ్రీనివాసులునాయుడు

**కురబలకోట మేజర్‌న్యూస్ :** నోరు లేని జీవాల సేవ చేయడమే పరామావదిగా తమ సిబ్బంది సేవ చేస్తున్నారని పశువైద్య శాఖ ఏ.డి. శ్రీనివాసులు నాయుడు అన్నారు. శుక్రవారంమండలంలోని అంగళ్ళు పంచాయతీ, కమతం పల్లిలో పశు వైద్య శిభిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూగజీవాల సేవచేయడం ఆయన విధిగా తెలియజేశారు. ఈ కార్యక్రమం లో అంగళ్ళు ఉప సంచారకులు డా శ్రీధర్ రెడ్డి, పశువైద్యులునవీన్,సంజన, నవ్యశ్రీ, సిబ్బంది అశోక్, సుధాకర్ పాల్గొన్నారు.



## చాకలి ఐలమ్మ జీవితం మహిళా లోకానికి ఆదర్శం

### మదనపల్లిలో చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటుకు ప్రభుత్వం సహకరించాలి - రజక సంఘాల సమఖ్యా రాష్ట్ర ఉపాధ్యక్షులు ముసలికుంట నాగయ్య



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** చాకలి ఐలమ్మ ఆశయాల స్ఫూర్తితో రజకుల సమగ్ర అభ్యున్నతికి కృషిచేస్తామని రజక సంఘాల సమఖ్యా రాష్ట్ర ఉపాధ్యక్షులు,టిడిపిబిసిసెల్ నియోజకవర్గం అధ్యక్షులు ముసలికుంట నాగయ్య పేర్కొన్నారు. శుక్రవారం టమోటో మార్కెట్ యార్డ్ నందు ఎంఆర్ఎం మండీలో టిడిపి రజక సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు ముదిమడుగు రామ్మూర్తి ఆధ్వర్యంలో ఎం.నాగయ్య అధ్యక్షతన చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ దీరవనిత మహిళ లోకానికి స్ఫూర్తినిచ్చిన చాకలి ఐలమ్మ ఆశయాలను స్మరించుకుంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. అనంతరం ముసలికుంట నాగయ్య మాట్లాడుతూ భూమికోసం భుక్తికోసం బానిస సంకెళ్ల నుంచి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో నిప్పుకనికగా చాకలి ఐలమ్మ చరిత్రలో నిలిచిందనికొనియాడారు. దొరలదౌర్జన్యాన్ని,బహుజనులపైవివక్షను,మహిళలుఎదుర్కొంటున్న అన్యాయాలను ప్రతిఘటించిన చైతన్య జ్యోతి చాకలి ఐలమ్మ అని కీర్తించారు. ఆత్మ గౌరవం,సమానత్వం కోసం సాగుచేసిన భూమిపై హక్కు కోసం జరిగిన పోరాటంలో ఆమె ముందుండి విజయం సాధించిందని గుర్తు చేశారు. ఆమె ఇచ్చిన ప్రేరణతోతాముసైతంరజకజాతి ఐక్యత,అభివృద్ధి, హక్కులు కోసం సంఘటితంగా పోరాడ వలసి ఉందన్నారు. ఐలమ్మ జయంతి స్త్రీ శక్తికి ప్రేరణ అందించే దినోత్సవమని పేర్కొన్నారు. ముదిమడుగు రామ్మూర్తి మాట్లాడుతూ నేడు చాకలి ఐలమ్మ జయంతిని జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మదనపల్లిలో ఐలమ్మ విగ్రహం ఏర్పాటుకు ప్రభుత్వం సహకరించాలని,అలాగే రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ఆమె విగ్రహాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలేరమ్మ రజక సంఘం కె.రామ్మూర్తి, ఆంజనేయులు,చంద్రశేఖర్,రవణమ్మ,సావిత్రి,లలిత,సుభాషిణి,వినాయక రజక సంఘం చలపతి, వెంకటేష్, మోహన్మల్లికార్జున ,రెడ్డెప్ప,శ్రీనివాస రజక సంఘంరమణ, వెంకటరమణతోపాటువివిధ రజక సంఘాలు ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

## మాన్యం కబ్జా చేస్తే కఠిన చర్యలు

### సుండుపల్లెమ్మ మాన్యాన్ని పరిశీలించిన దేవాదాయ శాఖ అధికారులు



**సుండుపల్లె మేజర్ న్యూస్ :** దేవాదాయ శాఖ భూములను కబ్జా చేస్తే కఠిన చర్యలు తప్పవని అన్నమయ్య జిల్లా దేవాదాయ శాఖ అధికారులు తెలిపారు. అన్నమయ్య జిల్లా టీ సుండుపల్లి మండలంలోని సుండుపల్లెమ్మ అమ్మవారి మాన్యాన్ని సుండుపల్లె గ్రామ సర్వే రెవెన్యూ రిజిస్టర్ 21 27 సర్వే నెంబర్లు గుర్తించామని, సదరు మాన్యాన్ని అన్యాక్రాంతం చేస్తున్న విషయాన్ని పలు వార్తా కథనాల ద్వారా చూసి,అన్నమయ్య జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు సుండుపల్లె మండలం దేవాదాయ శాఖ అధికారి రమణారెడ్డి తమ శాఖ సిబ్బంది,రెవెన్యూ అధికారులతో కలిసి సుండుపల్లెమ్మ మాన్యమైన 21 27 సర్వేనెంబర్ భూమిని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 22 ఏ1 సి చట్టం ప్రకారం దేవాదాయ శాఖ భూమిగా నమోదు కాబడి ఉన్న భూమిని కబ్జా చేసుకుంటే చట్ట ప్రకారం శిక్షార్హులని అటువంటి భూమిని స్వాధీన పరుచుకోవడానికి దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, ఆక్రమణదారులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని, ఒకవేళ పాస్ పుస్తకాలు పొంది ఉన్న అటువంటి వారిపై దేవాదా యశాఖ ట్రైబ్యూనల్‌లో కేసు నమోదు చేస్తామని సుండుపల్లెమ్మఅమ్మవారిమాన్యాన్నిరక్షించేందుకు తీసుకోవాల్సిన చర్యలని తప్పకుండా తీసుకుంటా మని ఆయన తెలిపారు. శిధిల మైపోయిన అమ్మవారి గుడిని కూడా పునరుద్ధరణ కోసం తీసుకోవాల్సిన చర్యలుతప్పకుండాతీసుకుంటామని వారు తెలిపారు. ఈ తనిఖీల్లో ఆయన వెంట వీఆర్వో బసయ్య, ఎండోమెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీ, మెగా హిట్

### - ప్రతి ఏటా డీఎస్సీ - టిడిపి మండల అధ్యక్షుడు మోహన్ రెడ్డి



**సిద్ధవటం మేజర్ న్యూస్ :** అవినీతి లేకుండా మెగా డీఎస్సీ నిర్వహించి బాబు షూరిటీ, జాబు గ్యారెంటీ నిజమైందని టిడిపి మండల అధ్యక్షుడు మోహన్ రెడ్డి అన్నారు, మండలంలోని భాకరాపేట సర్పంచ్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం టిడిపి మండల అధ్యక్షుడు శనివారపు మోహన్ రెడ్డి మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి పరిపాలనలో నిరుద్యోగులకు మోసం చేశారని మా ప్రభుత్వంలో చెప్పిన వాగ్దానం మేరకు మెగా డీఎస్సీ నిర్వహించి బాబు షూరిటీ, జాబు గ్యారెంటీ నిజం చేసి ఎలాంటి అవినీతి లేకుండా 15,941 మందికి నియామక పత్రాలు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్వయాన అందించారని రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీర్చిదిద్దడానికి నూతనంగా టీచర్లను నియమించడం మా ప్రభుత్వానికి దక్కుతుందని ఆయన అన్నారు కొంతమంది వైసీపీ నేతలు డీఎస్సీ నియమించడం అసాధ్యమని తెలిపిన వ్యక్తులు ఇప్పుడు ఏం సమాధానం చెప్తారని తెలిపారు గత వైసిపి ప్రభుత్వం లో విద్యా వ్యవస్థను నాశనం చేశారని 10 లక్షల పిల్లలు ప్రైవేట్ స్కూలుకు వెళ్లారని తెలుగు భాషను అన్ని విధాలుగా ఖూనీ చేసి ఇంగ్లీష్ మీడియం ప్రైవేట్ స్కూళ్లకు వత్తాసు పలికి విద్యా వ్యవస్థను పెను మార్పులు తెస్తామని చెప్పి మోసం చేసి మీ ఐదేళ్ల ప్రభుత్వంలో డీఎస్సీ నిర్వహించకుండా నిరుద్యోగులకు మోసం చేశారని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల క్లస్టర్ ఇంచార్జ్ దశరథ నాయుడు, సర్పంచ్ ప్రతినిధి తుర్ర ప్రతాప్ నాయుడు, రెడ్డయ్య తదితరులు పాల్గొన్నారు

## 19 రెండవ విడత సెలక్షన్ షెడ్యూల్ విడుదల

**రాజంపేట,మేజర్‌న్యూస్** : వైయస్సార్ కడప డిస్ట్రిక్ట్ ఎస్ జి ఎఫ్ అండర్ 19 డిస్ట్రిక్ట్ టీం సెలక్షన్స్ రెండవ విడత షెడ్యూల్‌ను కడప జిల్లా ఇంటర్మీడి యట్ వృత్తి విద్యా అధికారి మరియు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కడప అండర్19 ప్రెసిడెంట్ టి ఎన్ వి వెంకటేశ్వర్లు, మరియు ఎస్ జి ఎఫ్ అండర్ 19 సెక్రటరీ చంద్రమోహన్ రాజు తెలియజేశారు. 27-9-20 25వ తేదీన కడప డిఎస్ఏ, ఇండోర్ స్టేడియంలో బ్యాడ్మింటన్, (షటిల్) 7-10-2025వ తేదీన మేధా డిఫెన్స్ అకాడమీ మైదుకూరు నందు అథ్లెటిక్స్, బాల్ బ్యాడ్మింటన్ 8 -10- 2025 గవర్నమెంట్ జూనియర్ కాలేజీ పోరుమామిళ్ల నందు సాఫ్ట్ బాల్, బేస్ బాల్, టెన్నికాయిట్. 9 -10 -2025 ఏపీఎస్ డబ్ల్యూ ఆర్ జూనియర్ కాలేజ్,గండి క్షేత్రము నందు బాస్కెట్ బాల్, హ్యాండ్ బాల్ 10 -10 2025 తేదీన వైయస్సార్ స్పోర్ట్స్ స్కూల్, కడప నందు హాకీ మరియు పవర్ లిఫ్టింగ్ 11 -10 -2025 ఏపీ ఎస్ డబ్ల్యూ ఆర్ జూనియర్ కాలేజ్, సంజీవపురం, ఓబులవారిపల్లె మండలం నందు ఖోఖో, యోగా నందు అదే రోజు జడ్పిహెచ్ఎస్, రామన్న పల్లె చెన్నూరు, నందు క్యారమ్స్ మరియు చెస్ 12 -10 -2025 తేదీన ఎస్ వి జూనియర్ కాలేజీ కోడూరు (సాయి డిగ్రీ కాలేజీ (గ్రౌండ్ )నందు కబడ్డీ, మరియు క్రికెట్ 13 -10 -2025 ఏపీఎంఎస్ జూనియర్ కాలేజీ ,చిన్నమండ్యం నందు వాలీబాల్ త్రోబాల్ క్రీడాంశముల యందు కడప వైయస్సార్ ఉమ్మడి జిల్లా ఎస్ జి ఎఫ్ అండర్ 19 టీం సెలక్షన్స్ జరుగును పైన తెలిపిన క్రీడాంశములయందు పాల్గొనదలచిన అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్, సోషల్ వెల్ఫేర్, ఏపీ మోడల్ స్కూల్స్, కస్తూరిబా, ఇంకా మిగిలిన అన్ని జూనియర్ కళాశాలల విద్యార్థిని విద్యార్థులు తమ కళాశాలలో ప్రిన్సిపాల్ / హెడ్మాస్టర్ చే జారీ చేయబడిన స్టడీ సర్టిఫికెట్ మరియు జనన తేదీ నిర్ధారణ సర్టిఫికెట్ తీసుకొని పైన తెలిపిన వెన్యూస్‌కు ఉదయం 8 గంటల లోపల హాజరుకావాలని తెలియజేశారు.

# 8వ విడత మొబైల్ రికవరీ మేళా



**– 610 మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్, ట్యాబ్ బాధితులకు అందజేత – మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి**

**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో శుక్రవారం నాడు జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి 610 మొబైల్ ఫోన్లను పోగొట్టు కున్న బాధితులకు అందజేశారు. అన్నమయ్య జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆధ్వర్యంలో 8వ విడత మొబైల్ రికవరీ మేళా ఘనంగా నిర్వహించారు. జూలై, సెప్టెంబర్ 2025 మధ్యకాలంలో పోయిన 610 మొబైల్ ఫోన్లు, ఒక ల్యాప్‌టాప్, ఒక ట్యాబ్ ను సైబర్ క్రైమ్,సోషల్ మీడియా, టెక్నికల్ అనాలసిస్ వింగ్, మొబైల్ రికవరీ ప్రత్యేక బృందం సిబ్బంది రికవరీ చేశారు. వాటిని శుక్రవారం నాడు బాధితులకు అందించారు. రికవరీ చేసిన వస్తువుల విలువసుమారు రూ.1.50 కోట్లు ఉండవచ్చునే అంచనా. ఇప్పటి వరకు రికవరీ చేసిన వివరాలు...8 విడతలలో మొత్తం 2237 మొబైల్ ఫోన్లు నీకు ఎవరు చేశామని జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి తెలిపారు. వీటి విలువ సుమారు రూ.4.66 కోట్లు ఉండవచ్చునని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి మాట్లా డుతూప్రజలు తమ ఫోన్లు పోయిన వెంటనే ఎల్ఎంటిఎస్ వాట్సాప్ నెంబర్ 8688830012 లేదా సిఇఐఆర్ వెబ్‌సైట్ ద్వారా సులభంగా ఫిర్యాదు చేయ వచ్చని తెలిపారు. ఇప్పుడు అందజేస్తున్న మొబైల్ ఫోన్లలో కొంత మంది ఫోన్ల డేటా కూడా సురక్షితంగా అందజేస్తున్నాం అన్నారు. ప్రజల సహకారంతోనే ఇలాంటి విజయాలు సాధ్యం అవుతాయి. ఫోన్ పోయినా, పోలీసులపై నమ్మకంతో వెంటనే ఫిర్యాదు చేయాలన్నారు.అపరిచితుల దగ్గర నుండి మొబైల్ ఫోన్లు కొనవద్దని, బిల్లు, మొబైల్ బాక్స్, గుర్తింపు పత్రాలు ఉన్నప్పుడే కొనుగోలు చేయాలని సూచించారు.లేనిపక్షంలో నష్టం,చట్టపరమైన ఇబ్బందులు తలెత్తవచ్చన్నారు. మొబైల్ పోగొట్టుకున్న వెంటనే సిమ్ బ్లాక్, పాస్వర్డ్, బ్యాంకింగ్ యాప్ డిసేబుల్ చేసి వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచిం చారు.ఫిర్యాదుచేయడానికిఎటువంటి రుసుము చెల్లించ నవ సరం లేదన్నారు.తక్షణమే ఫిర్యాదు చేయడం ద్వారా రికవరీ అవకాశాలు మరింత పెరుగుతా యని ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని పేర్కొన్నారు. పోయిన మొబైల్ ఫోన్లను బాధితులకు తిరిగి అందజేసి పోలీస్ విశ్వాసాన్ని మరింత పెరిగాయన్నారు. ఎక్కువగా మొబైల్ ఫోన్లు పోయిన ప్రాంతాలు రాయచోటిలో 119 పోయాయని అందులో83రికవరీచేసినట్లుఆయన తెలిపారు. అదే విధంగా మదనపల్లిలో 116 పోగా 77 రికవరీ, పుల్లం పేటలో92 పోగా 52 రికవరీ, కోడూరులో 67పోగా 53 రికవరీచేసి బాధితులకు అందజేసినట్లు ఆయన తెలిపారు. జిల్లాలు, రాష్ట్రాల వారీగా రికవరీ...కడప, తిరుపతి, అనంతపురం, చిత్తూరు, కర్నూలు, విజయవాడ, గుం టూరు జిల్లాల్లో తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ, మహా రాష్ట్ర, బీహార్, కేరళ, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో ఫోన్లను రికవర్ చేసినట్లు ఆయన తెలిపారు. మొబైల్ ఫోన్ల రికవరీలో కృషి చేసిన, రిజర్వ్ ఇన్స్పెక్టర్ టి.జాన్ జోసెఫ్, సీఐ ఎస్ మహమ్మద్ ఆలీ, టెక్నికల్ అనాలసిస్ మరియూ సైబర్ క్రైమ్ సోషల్ మీడియా సిబ్బందిని, మొబైల్ ఫోన్లు రికవరీ చేసిన బృందాన్ని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలు అందజేసి ప్రోత్సహించారు. అదే విధంగా మీరు సైబర్ నేరానికి గురై నట్లయితే, తక్షణమే నేషనల్ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ అయిన 1930 కు లేదా సైబర్ క్రైమ్ పోర్టల్ (www. cybercrime. gov.in)లో వెంటనే ఫిర్యాదు చేయాలన్నారు. ఎంత త్వరగా ఫిర్యాదు చేస్తే, మీ డబ్బును తిరిగి పొందడానికి అంత ఎక్కువ అవకాశం ఉంటుంది. లేదా సమీపంలోని పోలీస్ స్టేషన్ లేదా సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించి, జరిగిన మోసం గురించి వివరంగా చెప్పాలన్నారు.సైబర్ నేరాల నుండి మిమ్మల్ని మీరు కాపాడుకోవడానికి అవగాహన ఒక్కటే అతి పెద్ద ఆయు ధం అన్నారు. మనందరి సహకారంతో సైబర్ నేరాలను అరికట్టడానికి కృషి చేద్దాం అని పిలుపునిచ్చారు.

బాధితుల ప్రశంసలు ఆనంద భాష్పాలు...తాము కోల్పోయిన ఫోన్లు తిరిగి పొందిన బాధితులు ఆనందంతో మురిసిపోయారు. ఎస్పీ కి, పోలీసులకు, సేవా భావాన్ని ప్రశంసిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితుల ఆనంద భాష్పాలు....మొబైల్ పోయిందని ఆశలు వదిలేసుకున్నాం కానీ తిరిగి మా చేతిలోకి రావడంతో మళ్లీ పండుగలా అనిపిస్తోంది అని ఒక బాధితుడు కళ్లలో ఆనంద భాష్పాలు రాల్చాడు. ఒక వృద్ధుడు మాట్లాడుతూ నాకు బంధువులు ఇచ్చిన మొబైల్ పోయిందని, దానిలో మా కుటుంబ ఫోటోలు ఉన్నాయి. అది తిరిగి దొరకదనుకున్నాను. ఈరోజు పోలీసుల వల్ల దొరికింది. చాలా ఆనందంగా ఉంది అని కృతజ్ఞతలు చెప్పారు.



# చేనేత రంగానికి కూటమి ప్రభుత్వం చేయూతనివ్వాలి

**చేనేత కార్మికులకు నేతన్న భరోసా పథకం అమలు చేయాలి – చేనేత,జౌళిశాఖ మంత్రి యస్.సవితమ్మకు ఓర్సు వీరభాస్కర్ వినతి**



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** చేనేత రంగాన్ని అన్ని విధలా ఆదుకోవాలని,చేనేత కార్మికులకు నేతన్న భరోసా పథకం అమలు చేయాలని తాడేపల్లి గూడెం క్యాంపు కార్యాలయంలో బిసి సంక్షేమ శాఖ మంత్రి,చేనేత జౌళి శాఖ మంత్రి యస్.సవితమ్మకి శుక్రవారం ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షులు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఓర్సు వీరభాస్కర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లోని నేతన్నల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు.వీటిలో నేతన్న భరోసా పథకం కింద నేతన్న కుటుంబాలకు సంవత్సరానికి రూ. 25,000 ఆర్థిక సహాయం అందించడం,ప్రతి నేత కుటుంబానికి నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించడం, థ్రిఫ్ట్ ఫండ్ పథకం ద్వారా ఆర్థిక చేయూత అందించడం వంటివి ఉన్నాయ న్నారు.నేతన్న భరోసా ఈ పథకం ద్వారా నేతన్న కుటుంబాలకు సంవత్సరానికి రూ.25,000 ఆర్థిక సహాయం అందిస్తామన్నారు,వారి జీవనోపాధిని మెరుగు పరచడం దీని లక్ష్యమన్నారు.జాతీయ చేనేత దినోత్సవం నుండి రాష్ట్రంలోని చేనేత కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ గుంత మగ్గాలకు,500 యూనిట్లు వరకు పవర్ లూమ్స్ మగ్గాలకు అందిస్తామ న్నారు.అలాగే నేతన్నల కోసం ప్రభుత్వం ఈ పథకాన్ని కూడా అమలు చేయాలని,వర్షాకాలంలో అననుకూల వాతావరణ పరిస్థితుల వల్ల నష్టపోయే చేనేత కుటుంబాలకు ఆర్థిక సహాయం అంద జేయాలని,ఫ్యాషన్ డిజైనర్లతో శిక్షణ అందిం చి,చేనేత రంగంలో నైపుణ్యాలను పెంపొందిం



చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింద న్నారు. వర్క్ షెడ్ల నిర్మాణానికి రూ.1.50 లక్షలు, చేనేత కార్మికులు ఆరోగ్య బీమా పథకం అమలు చేసి వారి ఆరోగ్య సంరక్షణకు చర్యలు తీసుకోవడం,ఈ పథకాలన్నీ చేనేత కార్మికుల ఆర్థిక స్థితిని మెరుగుపరచడం వారి జీవనో పాధిని సురక్షితం చేయడానికి ఉపయోగపడతా యన్నారు. ఈ పథకాలన్నిటిని అమలు చేసి చేనేత కార్మికుల శ్రేయసుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.దీనిపై మంత్రి కే.సవితమ్మ మాట్లాడుతూ చేనేతరంగాన్ని ఆదుకోవడానికిరాష్ట్రప్రభుత్వంప్రత్యేక కృషి చేస్తోం దని,సంక్షేమ పథకాల అమలు చేసి చేనేత కార్మికు లకు అండగా ఉంటామని ఆమె హామీ ఇచ్చారు.

# అక్రమ కట్టడాలపై కలెక్టర్‌కు ఫిర్యాదు

**రెవెన్యూ అధికారులు చూసి చూసినట్లు వ్యవహరిస్తున్నారని బిజెపి నాయకులు కలెక్టర్ కు వినతిపత్రం అందజేత**



**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** సుండుపల్లి మండలం అక్కంపల్లి జగనన్న కాలనీ వాసులకు ప్రభుత్వం కేటాయించిన స్థలంలో ఎటువంటి అనుమతులు లేకుండా దౌర్జన్యంగా మసీదు నిర్మాణం చేపడుతున్నారని, అక్రమ నిర్మాణంపై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన రెవెన్యూ అధికారులు చూసి చూసినట్లు ఈ వ్యవహరిస్తూ ఆక్రమణ నిర్మాణదారులకు బాసటగా నిలుస్తున్నారని అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ కి బిజెపి నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు తెలియజేస్తూ జగనన్న కాలనీలో ఏ లబ్ధిదారునికి ఇంటి పంట మంజూరు చేస్తారా వారికి అందాల చూడాలని కలెక్టర్ కి చెప్పినట్లు తెలిపారు. ఫిర్యాదు కార్యక్రమంలోరాజంపేట అసెంబ్లీ కన్వీనర్ రామ జగదీష్, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపిన కూటమి ప్రభుత్వం

**గత వైసిపి పాలన కంటే మెరుగ్గా సంక్షేమ పథకాల అమలు – టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ వ్యాఖ్యలు**

**మదనపల్లె,మేజర్‌న్యూస్:** ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 16,347 ఉపాధ్యాయ పోస్టులకు మెగా డీఎస్సీ-2025 పైలుపై సంతకం చేసి పరీక్షలను విజయవంతంగా నిర్వహించి ఎంపికైన వారికి గురువారం నియామక పత్రాలను డీఎస్సీ ఉత్సవ్ కార్యక్రమంలో అందజేయడం ఓ సరికొత్త అధ్యాయమని టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జె. వెంకటేష్ పేర్కొన్నారు.శుక్రవారం నిమ్మనపల్లి సర్కిల్ నందుగల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ డీఎస్సీ నియామకలతో ఏపీలోని నిరుద్యోగుల జీవితాల్లో కూటమి ప్రభుత్వం వెలుగులు నింపిందన్నారు. 2019 ఎన్నికల ముందు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తాము అధికారంలోకి వస్తే మెగా డీఎస్సీ నిర్వహిస్తామని హామీ ఇచ్చి ఐదు సంవత్సరాలు డీఎస్సీ నిర్వహించలేక చేతులెత్తేశారని విమర్శించారు.ఆయన కేవలం సచివాలయం,వాలంటీర్లు ఉద్యోగాలను నియమిం చి చేతులు దులుపుకున్నారన్నారు.అందులోనూ వారికి అనుకూలమైన వారికి పోస్టులు ఇచ్చారని విమర్శించారు. గత వైసీపీ పాలన కంటే కూటమి ప్రభుత్వ పాలనలో సంక్షేమ పథకాలు మెరుగ్గా అమలవుతున్నా యన్నారు. డీఎస్సీ నిర్వహణతోపాటు సూపర్ సిక్స్ పథకాల విజయ వంతంగా అమలు చేయడమే సీఎం చంద్రబాబు సమర్ధ పాలనకు నిదర్శనమన్నారు.ఇటీవల మాజీ ముఖ్యమంత్రి డిజిటల్‌బుక్ యాప్ రూపొందించి కార్యకర్తలకు అండగా, కార్యకర్తలనుఇబ్బందిపెట్టినఅధికారులను పేర్లను అందు లో నమోదు చేసుకుంటామని చెప్పడం హాస్యాస్పద మన్నా రు. వాస్తవానికి మాజీ సీఎం జగన్ ఓ ఆర్థిక నేరస్థుడని, 12 సంవత్సరాలు బెయిల్ పై తిరుగుతున్న ఏకైక రాజకీయ నాయకుడని ఎద్దేవా చేశారు. 13 కేసుల్లో ఆయన నిందితుడుగా ఉంటూ ఛార్జ్ సీట్లతో ముందుకు సాగుతున్నారన్నారు. ఇకపోతే ఇటీవల ఏపీ లిక్కర్ స్కాం కేసులో మాజీ సీఎం జగన్,ఆయన కోటరి అయిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆయన కుమారుడు, భూమన కరుణాకర్ రెడ్డి ఆయన కుమారుడు చుట్టూ ఉచ్చు బిగుస్తోందన్నారు.అందులో నేరం రుజువయితే ఎవరైనా జైలుకు వెళ్లక తప్పదన్నారు.అనంతరం రాజంపేట పార్లమెంటరీ మైనార్టీ అధికార ప్రతినిధి అన్వర్ బాషా మాట్లాడుతూ కూటమి పాలనలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతున్నాయన్నారు.మెగా డీఎస్సీ నిర్వహించడంలో వైసీ ప్రభుత్వం విఫలమైతే,కూటమి ప్రభుత్వం సఫలమైందన్నారు.గత ఐదేళ్ల వైకాపా పాలనలో రాష్ట్రాన్ని ఆ పార్టీ నాయకులు రావణకాష్టంగా మార్చారని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం పరిస్థితులను చక్కదిదు తోంద



న్నారు.తెలుగుదేశం పార్టీ కోసం నిస్వార్ధంగా ,క్రమ శిక్షణతో పనిచేసే కార్యకర్తలు ఎంతోమంది ఉన్నారన్నారు. గతంలో వారిపైన అనేక అక్రమ కేసులు బనాయించా రని,వాటి నుండి కార్యకర్తలకు విముక్తి కల్పించాలని పార్టీ అధిష్టానాన్నివిజ్ఞప్తి చేస్తున్నామన్నారు.మదనపల్లె నియోజక వర్గంలో పార్టీకి అనేక సంవత్సరాలుగా వీరవిధే యులు, సైనికులగా సేవలందించిన వారికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా గుర్తించి సముచిత పస్థానం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఎమ్మెల్యేషాజహాన్‌బాషా పాలనలో నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని ఆయన వెల్లడిం చారు. ఈ కార్యక్రమంలో నరసింహ రెడ్డి,గండికోట గణేష్,గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున,వేణు గోపాల్, శివకృష్ణ,రమణ,గోపాల్,కొండప్పతదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైల దేవస్థానం చైర్మన్‌ను కలిసిన రాయచోటి బిజెపి నేతలు



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాయచోటి పట్టణంలోని బిజెపి నేతలు సీనియర్ నాయకులు శివగంగ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ పాలగిరి శ్రీనివాసరాజు,రాయచోటి అసెంబ్లీ కన్వీనర్ నిర్మల్ కుమార్, రూరల్ మండల అధ్యక్షుడు వెంకటరామరాజు, సుండుపల్లి బిజెపి సీనియర్ నాయకులు వెంకటరాజు, శ్రీశైలం దేవస్థానం చైర్మన్ పోతుకుంట రమేష్ నాయుడు ను శుక్రవారం నాడు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోతుకుంట రమేష్ నాయుడు ఏపీ విద్యార్థి దశ నుంచి చానా చురుకైన కార్యకర్తగా కార్యక్రమాల్లో పాల్గొంటూ అంచలంచలుగా ఎదిగి భారతీయ జనతా పార్టీలో సీనియర్ నాయకులుగా ఒక ప్రత్యేకమైన స్థానాన్ని గుర్తింపుని సంపాదించుకొని అష్టాదశ జ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీశైలం మల్లన్న స్వామి దేవస్థానానికి చైర్మన్ కావడం శుభ పరిణామం తెలిపారు. భారతీయ జనతా పార్టీలో కష్టపడే కార్యకర్తలను గుర్తించి, తగిన గౌరవం గుర్తింపు, తెలిపారు.



# జనసేనలోకి రాజుకుంటయువ నాయకులు

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన నాగేంద్రబాబు - మండలంలో జనసేన పార్టీ ప్రజల పార్టీ - జనసేన పార్టీ నాయకులు ఆనాల సునీల్



**చిట్వేలి మేజర్‌న్యూస్ :** చుట్వేలి మండలం రాజుకుంటకుచెందిన ముగ్గురు ప్రముఖ యువ నాయకులుశుక్రవారం, జనసేనపార్టీలో చేరడంతో మండలంలో పార్టీబలం పెరిగింది. జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్సీ కొనిదల నాగ బాబు, జనసేన పార్టీ, రాష్ట్ర విప్, ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, లసమక్షంలో రైల్వే కోడూరు సీనియర్ నాయకులు జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతం శెట్టినాగేంద్ర, జోగినేనిమణి, ల ఆధ్వర్యంలోశుక్రవారం, విజయవాడ లోజరిగిన కార్యక్రమంలో పార్టీ లోచే రినట్లుప్రకటించారు. పార్టీలో అందరినీ కలుపుకొనిపోయిపార్టీబలోపేతానికి కృషి చేయాలనినాగబాబు సూచించినట్లు తెలిపారు .మండలం లోనిరాజుకుంటకు చెందినయువ నాయకులు ఆనాల.సునీల్,మాజీసర్పంచ్మాదినేని. కనకరాజు, మాదినేని. లోకేష్ లు వారి సన్నిహిత కుటుంబాలు పార్టీలో చేరారు.ఈ పరిణామం పట్ల మండల జనసేన పార్టీలో జోష్ పెరిగిందని చెప్పవచ్చు. మండలనాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయ కులు ఆనాల సునీల్, మాట్లాడుతూ పార్టీలో సముచిత స్థానం కల్పించిపార్టీలోకిఆహ్వానించినపెద్దలందరికీ రుణ పడిఉంటానుఅన్నారు.అందరినీ కలుపుకొని మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన వెల్లడించారు. ఆయనతోపాటు పలువులు జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్న వారు పాల్గొన్నారు.



# లక్ష్మీదేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చిన భద్రకాళి



**చిట్వేలి మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని పాత చిట్వేలి, కోటలో వెలసిన భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో దసరా బ్రహ్మోత్సవాల సందర్భంగా భద్రకాళి, అమ్మవారికి తెల్లవారుజామునండి విశేష పూజాధి కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు మృత్యుంజయుడు, అమ్మవారికి లక్ష్మీదేవి అలంకారంలో భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు. కనకవర్షం కురిపిస్తున్న విధంగా అలంకరణ జరిగింది. అమ్మవారిని చూసేందుకు స్థానిక ప్రజలే కాక సుదూర ప్రాంతాల నుండి కూడా ఆలయానికి చేరుకొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేస్తున్న భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు ఆలయ నిర్వాహకులు చేశారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాల వినియోగాన్ని నిర్వహించారు.

## గజలక్ష్మి మాత అలంకరణలో అమ్మవారు



**ములకలచెరువు,మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండల కేంద్రంలో శుక్రవారం5వ రోజు దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా స్థానిక పిటీఎం రోడ్డులో వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారికి గజలక్ష్మి మాత అలంకరణలో అమ్మవారు మరియు కుంకుమార్చనతో ప్రత్యేక అలంకరణగా చేసి ప్రత్యేక పూజలు జరిపారు.ఆలయానికి విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పంచాయతీ పురోగతిపై శిక్షణా కార్యక్రమం



**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్ :** ఒంటిమిట్ట మండలంలో శుక్రవారం 26న మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ పురోగతిపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఒంటిమిట్ట జడ్పిటిసి ముద్దు కృష్ణారెడ్డి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే ప్రజలకు మెరుగైన సదుపాయాలు ఉన్నట్లని తెలియజేశారు. మండల అభివృద్ధి అధికారి సుజాతమ్మ మాట్లాడుతూ ప్రతి గ్రామాల్లో వారి ఇండ్లను పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకున్నట్లయితే వ్యక్తిగత శుభ్రతను పాటిస్తే ఆయురారోగ్యాలు కాపాడుకోవచ్చు అన్నారు. మాధవరం ఎంపీటీసీ మాట్లాడుతూ ఈ శిక్షణపై అవగాహన కలిగి వారి యొక్క అమూల్యమైన సందేశాలను వినిపించారు. శిక్షణ నిర్వాహకుడు ఒంటిమిట్ట పంచాయతీ కార్యదర్శి సుధాకర్ మాట్లాడుతూ. పేదరిక నిర్మూలన. బాలల హక్కు సంరక్షణ. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కలిగినప్పుడే సామాజిక భద్రత పరిశుభ్రం పచ్చదనం మహిళ స్నేహపూర్వక గ్రామం. నీటి సమృద్ధి కలిగిన గ్రామాలుగా అభివృద్ధి చెందినప్పుడే పురోగతి లభిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య అధికారి. అరుణ జ్యోతి. ఏపీఓ. శివశంకర్ రెడ్డి. ఏవో. మంటపంపల్లి ఎంపీటీసీ. సుంకేసుల భాష. ఎంపీ టీసీలు. పంచాయతీ కార్యదర్శులు. సర్పంచులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో చేనేత కార్మికుడు ఆత్మహత్య

**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండలం మద్దినాయనిపల్లి పంచాయతీ గుంగివారిపల్లెకు చెందిన నరసింహులు (38)మదనపల్లి చౌడేశ్వరి నగర్ లో గత కొంతకాలంగా చేనేత మగ్గాలు వేస్తూ భార్య ఇద్దరు పిల్లలుతోమదనపల్లిలోఉంటూజీవనం సాగించేవాడు.ఇటీవల కొంతకాలంగా అప్పులు అధికం కావడంతో జీవితంపై విరక్తి చెంది గురువారం రాత్రి పురుగులు మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన స్థానికజిల్లా ఆసుపత్రికి తరలించి పరిస్థితి విషమించడంతో108 వాహనంలో తిరుపతి ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## గాయత్రి అలాంకరంలో శ్రీ ఉమాదేవి అమ్మవారు



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** రాయచోటి పట్టణం శివాలయం చెక్ పోస్ట్ నందు వెలిసిన శ్రీ ఉమా మహేశ్వర స్వామి ఆలయం నందు దసరానవరాత్రులు అంగరంగ వైభవం గాజరుగు తున్నాయి.దసరా నవరాత్రుల్లో భాగంగా అమ్మవారు ఐదవ రోజు శ్రీ గాయత్రీ దేవి రూపంలో దర్శనమిస్తున్నారు.ఈ ఆలాంకరంలో అమ్మవారు శంఖం, చక్రం, గద, అంకుశం ధరించిఉంటుంది.ఆదిశంకరా చార్యుల వారు ఆరాధించిన గాయత్రీ దేవిని భక్తి శ్రద్ధలతో ఆరాధిస్తే ఉపాసనాబుద్ధి తేజోవంతం అవుతుందని పండితులు చెబుతారు.అలాగే దసరా పండుగ వేళ అమ్మవారిని ఈ రూపంలో పూజిస్తే సకల ఉపద్రవాలు పటాపంచలవుతాయని భక్తుల నమ్మకం. అమ్మవారి ఈ అలంకారం జ్ఞానం, ప్రజ్ఞ, సృష్టి శక్తులకు ప్రతీకగా భావిస్తారు. ఈ గాయత్రీ దేవి పంచ ముఖాలతో, పది కళ్లతో,భూమి,ఆకాశం, సృష్టిని సూచించే రంగుల కిరీటంతో.. ముక్తా, హేమ, నీల,విద్రుమ,ధవళవర్ణాలతో అందంగా ప్రకాశిస్తూ భక్తులకు దర్శన మిస్తుంది. ముఖ్యంగా ఈ అమ్మవారి ఈ రూపం జ్ఞానాన్ని ప్రసాదించే శక్తిని సూచిస్తుందనిఅర్చకులునటరాజస్వామిపేర్కొన్నారు.అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు ఆలయ పర్యవేక్షకులు ఆరామాటి శివగంగి రెడ్డి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## దేవీనవరాత్రులలో అమ్మవారు బాలా త్రిపుర సుందరి అలంకారంతో భక్తులకు దర్శనం



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు స్థానిక ఆర్యవైశ్య సమాజం నందు దేవీ నవరాత్రుల్లో భాగంగా ఆర్యవైశ్యుల కులదేవత వాసవి కన్యక పరమేశ్వరి దేవి వన విహారిని దేవి అలంకారంతో భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ రైల్వేకోడూరులోని ఆర్యవైశ్యులందరూ ఆర్యవైశ్యుల ఆరాధ్య దేవత కన్యకా పరమేశ్వరి దేవిని దర్శించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యసంఘం,యువజన సంఘం, మహిళా మండలి ,ఆర్యవైశ్య సమాజం, కన్యకాపరమేశ్వరిదేవస్థానం సభ్యులందరూ పాల్గొనడం జరిగిందని తెలిపారు.

# గిరిజనుల అభివృద్ధికి జిల్లా అధికారులు కృషి చేయాలి

ఏపీజివైఎస్ఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు జానం గంగిరెడ్డి

**కలకడ, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా ట్రైబల్ డెవలప్మెంట్ అధికారిని నీ ఏపీజి వైఎస్ఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు జానం గంగిరెడ్డి, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు కిల్లా విజయ్ కుమార్,కలసి మారుముల ప్రాంతాల్లో ఉన్నటువంటి గిరిజన గ్రామాలను అభివృద్ధి చేయాలని, కులవృత్తులు కొనసాగే విధంగా వారికి సబ్సిడీ లోన్లు ముడి సరుకులు తీసుకోవడానికి ప్రభుత్వం తరఫున లోన్లు మంజూరు చేయాలని, గిరిజనుల అభివృద్ధికి జిల్లాస్థాయి అధికారులు పూర్తి సహకారం అందివ్వాలని. ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్స్ ను వసతి గృహాలను మెరుగుపరిచి అభివృద్ధి చేయాలని కోరడం జరిగింది.



## ముక్కావారి, పోలి వారి పెండ్లి రిసెప్షన్‌కు హాజరై వధూవరులను ఆశీర్వదించిన ముక్కా వరలక్ష్మి



**ఓబులవారిపల్లె మేజర్‌న్యూస్** : రైల్వే కోదూరు నియోజకవర్గం ఓబుల వారిపల్లెమండలంసంజీవపురం గ్రామంలో యం పార్వతమ్మ, యం శివశంకర్ రెడ్డి కుమారుడు యం మహేష్ కుమార్ పుల్లంపేట మండల గారాలమడుగు మల్లోర పల్లె పోలి చాముండేశ్వరి పోలి శ్రీనివాసులు రెడ్డి కుమార్తె పి సౌమ్యల వివాహ రిసెప్షన్ రాజంపేట రోడ్డు,అయ్యప్పస్వామి గుడి ప్రక్కన ఉన్న ఆశోక్‌గార్డెన్స్‌నందుజరిగినఈవేడుకకుముఖ్యఅతిథులుగా హాజరైన రైల్వే కోదూరు నియోజక వర్గం టీడీపీ పార్టీ ఇంచార్జీ ,కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి హాజరై వధూవరులనుఆశీర్వదిం చారు.కూటమినేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు భారీ మేలు



**రాజంపేట, మేజర్‌న్యూస్ :** జిఎస్టి తగ్గింపుతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని, ప్రతి కుటుంబం లాభపడే అవకాశాలు మెండుగా ఉన్నాయని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. శుక్రవారం రాజంపేట పట్టణంలోని పలు దుకాణాలలో ఆయన జిఎస్టిలో తగ్గింపు తర్వాత జరుగుతున్న పరిణామాలపై చర్చించారు. వినియోగదారులను మునుపటి ధరలను ప్రస్తుత ధరలను అడిగి తెలుసుకున్నారు. అలాగే జీఎస్టీ తగ్గింపు తర్వాత వ్యాపారాలు ఎలా ఉన్నాయని దుకాణదారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిత్యవసర ధరలతో పాటు మోటార్ వాహనాలు, వివిధ ఎలక్ట్రానిక్ ఇంకా మరెన్నో వస్తువులు తగ్గింపు అయ్యాయని,ప్రతి ఒక్కరికి జీఎస్టీ తగ్గింపు తర్వాత ఎంతోకొంత ఆదాయం మిగులుతుందని, కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ముందుకు వెళుతుందని ఆయన తెలియజేశారు. అనంతరంరాజంపేటటిడిపిఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ప్రజాభిప్రాయ సేకరణ చేశారు. ఈ సందర్భంగా పలువురు వినియోగదారులు హర్షం



- రాజంపేటలో పలు దుకాణదారులతో ముచ్చటించిన రాజంపేట టిడిపి ఇన్చార్జ్
- ప్రజల మేలుకోసమే జీఎస్టీ తగ్గింపు - నిరంతరం ప్రజల కోసమే కూటమి ప్రభుత్వం

వ్యక్తంచేశారు.రాజంపేటఆర్ఎస్ రోడ్డు నందు పలు షాపులను సందర్శించి,భవిష్యత్తులో మరింత మెరుగ్గా ప్రజలకు మేలు చేస్తామని కూటమి ప్రభుత్వానికిమద్దతుగా నిలవాలని ప్రజలకు చమర్తి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట రాజంపేట టిడిపి మండల అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్లు,క్లస్టర్ ఇన్చార్జిలు, తెలుగు దేశంపార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు, యూనిట్ ఇన్చార్జులు,బూత్‌ఇన్చార్జీలు,యువకులు పాల్గొన్నారు.

## వృద్ధులకు ఇంటి వద్దకే రేషన్ పంపిణీ



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరులో స్థానిక పాత బజార్లో రేషన్ డీలర్ నెంబర్ 1143001 కలపాటి రేషన్ దుకాణం కోడూరు 65 సంవత్సరముల పైబడి ఉన్న వృద్ధులకు ఇంటి వద్దకే రేషన్ పంపిణి (డీలర్లచే) పంపిణీ చేయడం జరిగినది. రేషన్ తీసుకున్న వృద్ధుల కళ్ళలో ఆనందం ఎందువలనంటే 65 సంవత్సరాలు పైబడిన మేము ఎక్కడికి రాలేక ఆటోలు ఎక్కలేక మా పరిస్థితిని గుర్తించి మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇంటి వద్దకే రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం చాలా సంతోషంగా ఉన్నదని వృద్ధులు తెలిపారు.

## క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన కొండూరు శరత్ కుమార్ రాజు



**రాజంపేట మేజర్‌న్యూస్:** రాజంపేట మండల పరిధిలోని మదన గోపాలపురం రోడ్డులోని రాజు స్వగృహ ఎదురుగా ఉన్న క్రీడమైదానంలో 26వ తేదీ నుంచి 2వ తేది వరకు నిర్వహించనున్న ఎంజీపురం మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను శుక్రవారం తెలుగుదేశం సీనియర్ నాయకులు,శాన్వి ఇంటర్నేషనల్ పాఠశాల చైర్మన్,వాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ ఉపాధ్యక్షులు,న్యాయ వాదుల సంఘ మాజీ అధ్యక్షులు కొండూరు శరత్ కుమార్ రాజు ప్రారంభించారు ఈ సందర్బంగా కొండూరు శరత్ కుమార్ రాజు మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ లో 14టీమ్ లు పాల్గొంటున్నాయని ఒకొక్క టీం కు 10 ఓవర్లు ఆడుతారాని,విన్నర్స్ కు 30 వేలు, రన్నర్స్‌కు 15 వేలు అందజేస్తున్నామన్నారు ఎంజీ పురం క్రికెట్ నిర్వాహకులు మాట్లాడుతూ విన్నర్స్ కు 30వేలు కొండూరు శరత్ కుమార్ రాజు స్పాన్సర్ చేశారన్నారు ఈ టోర్నమెంట్ నిర్వహించేందుకు సహకరించిన కొండూరు శరత్ కుమార్ రాజుకు కృతజ్ఞతలు తెలియజేశారు.